ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 16, అక్టోబర్ 2022 16 పేజీలు

# ఈవిఎం గిడ్డంగిని తనిఖీ చేసిన కలెక్టర్


16లో...




2 లో..

అశ్వారావుపేటకు..

# మున్సిపాలిటీ హోదా

పేరాయగూడెం పంచాయతీ విలీనం

డిపిఓని ప్రతిపాదనలు కోరిన ప్రభుత్వం

ఫలిస్తున్న మెచ్చా కృషి

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** అశ్వారావుపేటకు అతి త్వరలో మున్సిపాలిటీ హోదా దక్కబోతున్నది. పేరాయగూడెం మైనర్ గ్రామ పంచాయతీని కూడా విలీనం చేసి ఈ అప్‌గ్రేడేషన్ ప్రక్రియకు ఉత్తర్వులు వెలువడటం విశేషం. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన స్థానంగా ఉండి..,అన్నిరంగాల్లోనూ వేగంగా అభివృద్ధి చెందుతున్నఅశ్వారావుపేట ని మున్సిపాలిటీగా మార్చాలంటూ ఇదే ఏడాది ఆగష్టులో స్థానిక శాసనసభ్యులు మెచ్చా.నాగేశ్వరరావు..,రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి కల్వకుంట్ల తారకరామారావుకి వినతి పత్రం అందించారు. ఆయన వెంటనే స్పందించి.,తక్షణం ఇందుకుగల అవకాశాలను పరిశీలించాలని ఆదేశించడంతో రథం కదిలింది.




2 లో..

రూ.399తో
రూ.10 లక్షల బీమా
తపాల శాఖ కొత్త పథకం

# ప్రీమియం తక్కువ ప్రయోజనం ఎక్కువ

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** తపాల శాఖ సరికొత్త పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం కలిగించే విధంగా ఒక కొత్త ప్రమాద బీమాను అమలు చేసింది. రూ. 399 చెల్లించటం ద్వారా ఏడాది పాటు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల చెల్లించనున్నారు. అనారోగ్యం భారిన పడితే ఆరోగ్య బీమా ఆసుపత్రి ఖర్చులను చెల్లిస్తుంది. కానీ ప్రమాదం జరిగినప్పుడు పాక్షికంగా వైకల్యం, లేదా శాశ్వత వైకల్యం పొందవచ్చు లేదా ఆ వ్యక్తి మరణించవచ్చు. ఇలాంటి పరిస్థితి ఎదురయినప్పుడు వ్యక్తిగత బీమా అండగా నిలుస్తుంది.అందుకోసం తపాల శాఖ ప్రమాద బీమాను గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ పేరుతో కొత్త పథకంను ఇటీవల ప్రారంభించింది.




## గ్రూప్I పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా

# పర్యవేక్షించాలి

- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్

**కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:** రాష్ట్ర ఏర్పాటు తదుపరి జరుగుతున్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రూప్1 పరీక్షకు ఎలాంటి మాల్ ప్రాక్టీసెస్‌కు అవకాశం లేకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుంచి టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడారు. గ్రూప్ 1 పరీక్ష విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు, రూట్ అధికారులతో సూచనలు చేశారు. ఏ పరీక్షా కేంద్రానికి కేటాయించిన మెటీరియల్ ఆ కేంద్రానికి పంపేందుకు అన్ని జాగ్రత్తలు పాటించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. రూట్ అధికారులు మెటీరియల్ నిశిత పరిశీలన చేసుకోవాలని, సిట్టింగ్ ప్లాన్ పరీక్షా కేంద్రం ముందు ప్రదర్శింప చేయాలని, ఉదయం 8.30 నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని అన్నారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో మెటల్ డిటెక్టర్ ద్వారా అభ్యర్థులను నిశిత పరిశీలన చేయాలని అన్నారు. స్క్రైబ్స్ 10వ తరగతి చదివిన వారిని మాత్రమే అనుమతి ఉందని, కొరత రాకుండా అదనపు స్క్రైబ్స్‌ను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రూన్1 పరీక్ష రాసేఅభ్యర్థుళకు ఆయన ఆల్‌దిబెస్ట్ చెప్పారు. ఈ టెలీకాన్ఫ రెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో స్వర్ణలత, చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజనింగ్ అధికారులు, ఫ్లైయింగ్, సిటింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.


9లో...

# బస్తీదవాఖానను ప్రారంభించిన మేయర్, మున్సిపల్ కమిషనర్


16లో...

# జోనల్ స్థాయి క్రీడలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

-గురుకులం జోనల్ స్థాయి క్రీడ పోటీల ఆహ్వాన పత్రిక విడుదల

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు





16లో...

# రక్షణ అత్యంత ముఖ్యం

నవతరం ఉద్యోగులపైనే సంస్థ భవిత

మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో ఏరియా జీఎం జి.వెంకటేశ్వర్‌రెడ్డి

## అశ్వారావుపేటకు మున్సిపాలిటీ హోదా

(మొదటి పేజీ తరువాయి..)

ఈక్రమంలో డైరెక్టర్‌ఆఫ్ మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారి లేఖ నెంబర్: 476239/2022 తేది:24.08.2022 ద్వారా భద్రాద్రిజిల్లా కలెక్టర్‌కి ప్రొసీడింగ్ పంపారు. ప్రస్తుత అశ్వారావుపేట మేజర్ పంచాయతీలో 25000లు, అలానే దీనికి ఆనుకుని ఉన్న పేరాయిగూడెం లో 12000 మొత్తంగా కలిసి 37000లకు పైగా జనాభా ఉన్నందున..,ఈరెంటినీ విలీనం చేసి "మున్సిపాలిటీగా" ప్రమోట్‌చేసేందుకు ప్రతిపాదనలు సూచించారు. 6నుంచి8 కిలోమీటర్ల పరిధితో 6000 నివాస గృహాలు, 225రహదారులు, అదే సంఖ్యలో డ్రైయిన్‌లు.., ఉండేలా డిజైన్ చేయాలని కూడా చెప్పారు. ఈపర్యవసానాలతో భద్రాద్రిజిల్లా కలెక్టర్.., సంబంధిత జిల్లా పంచాయతీ అధికారికి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. తక్షణం పైన పేర్కొన్న అర్హతలను పరిశీలించి..,డిటైల్డ్ రిపోర్ట్ అందించాలని, పేరాయిగూడెం మైనర్ పంచాయతీని కూడా విలీనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కూడా అందులో పేర్కొన్నారు. ఇది అత్యవసర చర్యగా భావించాలని కలెక్టర్ సూచించడం గమనార్హం. అతి త్వరలో అశ్వారావుపేట మున్సిపాలిటీ కాబోతున్నదన్నమాట.

## వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయం

### మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
చారిత్రక చరిత్ర కలిగి తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్నా వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్‌లో రెండు రోజుల పాటు హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్లో జరుగనున్న క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో-2022ను ప్రభుత్వ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి జ్యోతి వెలిగించి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రక చరిత్ర కలిగి తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్న వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షో నందు రియల్టర్లు, బిల్డింగ్ మెటీరియల్ తయారీదారులు, కన్సల్టెంట్లు, ఆర్థిక సంస్థలను ఒకేతాటిపైకి తీసుకురావడానికి, రియల్ ఎస్టేట్ రంగంలో అత్యాధునిక ధోరణులను ఒకే చోట ప్రదర్శించడానికి కృషి చేసిన క్రెడాయి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు క్రెడాయి కృషి చేయాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వరంగల్‌లో వ్యాపార అభివృద్ధికి పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావాలి. అందుకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు సహకారం అందిస్తున్నారు.







## గ్రూప్ వన్ పరీక్ష అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకూడదు

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
గ్రూప్-1 పరీక్షరాసే అభ్యర్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను సందర్శించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఆర్యభట్ట హైస్కూల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ పరీక్షా కేంద్రంలో రిజిస్ట్రేషన్ డెస్క్ బయోమెట్రిక్ విధానం ఉన్నందున పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 8గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరుకుంటారని అధికారులు సమయానుకూలంగా విధుల్లో ఉండి అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేసినందున రికార్డింగ్ పనితీరును పర్యవేక్షించాలన్నారు. తాగునీరు వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సెయింట్‌పాల్స్, సెంట్‌మారియా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కూడా సందర్శించి పరిశీలించారు. అధికారులు అందరూ అందుబాటులో ఉండి పరీక్షాకేంద్రాల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు తెలియచేయాలన్నారు. బస్టాండ్‌లో, చౌరస్తాలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు తప్పనిసరిగా హెల్ప్‌డెస్క్‌ను సందర్శించాలని సలహాలు, సూచనల ప్రకారంగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవోలు సిహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, డీపీవో రంగాచారి, మున్సిపల్ కమిషనర్ రజిత, జనగామ తహసీల్దార్ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రీమియం తక్కువ.. ప్రయోజనం ఎక్కువ

ఏడాదికి రూ. 399 చెల్లిస్తే రూ. 10 లక్షల బీమా వర్తిస్తుంది. ఈ పథకంలో చేరే వారు తప్పకుండా పోస్టల్ పేమెంట్ బ్యాంకు (ఐపిపిబి) ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. తక్కువ ప్రీమియంతో అనేక ప్రయోజనాలు కల్పించారు.

**-పాలసీ ప్రయోజనాలు..**

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ తన కస్టమర్లకు గ్రూప్ యాక్సిడెంట్ బీమా పాలసీని అందిస్తోంది. 18 నుండి 65 ఏళ్ల మధ్యలో వయస్సు కలిగిన వారు ఈ బీమా పాలసీ తీసుకోవచ్చు. ఆధార్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పాలసీని తీసుకునే అవకాశం ఉంది. ప్రమాదంలో మరణించినా, శాశ్వత వైకల్యం ఏర్పడినా అవయవాలు కోల్పోయినా రూ. 10 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం జరిగి పాలసీ తీసుకున్న వ్యక్తి వైద్యం కోసం ఆసుపత్రిలో చేరితే ఐపిడి కింద రూ. 60 వేలు, ఔట్ పేషెంట్‌కు రూ. 30 వేలు ఇస్తారు. ఇంకా పాలసీ తీసుకున్న వారికి ఇతర బెనిఫిట్స్ కూడా ఉన్నాయి. విద్య ప్రయోజనాలకు గరిష్టంగా ఇద్దరు పిల్లలకు రుసుములో 10 శాతం లేదా రూ. లక్ష వరకు ఎంచుకోవచ్చు. కుటుంబ ప్రయోజనాలకు రూ. 25 వేలు, అంత్యక్రియలకు రూ. 5 వేలు అందిస్తారు. పథకంలో మరో ఐచ్చికం కింద ఏడాదికి రూ.299 చెల్లిస్తే మృతి, పక్షవాతం, వైకల్యం, వైద్య ఖర్చుల కోసం నిబంధనల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఇస్తారు.

## నేడు గ్రూపు I పరీక్ష

**మహబూబాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**
నేడు జరగనున్న గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదేవిధంగా 10:15 తర్వాత వచ్చిన అభ్యర్థులు పరీక్షా హాలులోకి అనుమతించబడదన్నారు. ఈ పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరగనుంది. కావున అభ్యర్థులు సకాలంలో హాజరు కాగలరు.

## ఇసుక రీచ్‌లు సమర్థవంతంగా నిర్వహించాలి

**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
ఇసుక రీచ్‌లు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశం మైనింగ్ ఏడి సంబంధిత శాఖ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేబిల్ సూచనల ప్రకారం సమయపాలన పాటించాలని, ఇసుక లారీ ఓవర్ లోడ్ అరికట్టుటకు, రాత్రివేళ వాహనాలు రోడ్డు పక్కన పార్కింగ్ వలన యాక్సిడెంట్స్ నియంత్రణ కోసం లారీ ఓనర్స్‌తో అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం నుండి వచ్చే లారీలు కూడా రాత్రి ఏడు గంటల వరకు ములుగు జిల్లా బార్డర్ దాటే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక సొసైటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక సొసైటీల ద్వారా గిరిజనులకు ఆదాయం చేకూరాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వై. వి గణేష్ పిటిఓఎస్‌ఎండిసి ఎల్లయ్య, డిపిఓ వెంకయ్య, డి.డి గ్రౌండ్ వాటర్ శ్రీనివాస రావు, మైనింగ్ ఏడి రామాచారి, డిసిఓ సర్దార్ సింగ్, డిఐఓ బాబురావు పాల్గొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

**దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
బాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ తెలుగు పండిట్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత పాలకులు పండితులకు ఎలాంటి ప్రొమోషన్ అగ్రిడేషన్ ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పండితుల పక్షాన జీవోలు చేసినప్పటికి ఆచారణకు నోచుకోలేదన్నారు. తెలుగు పండితులు అప్‌గ్రేడ్ చేయబడిన పోస్టులన్ని పండితులకే ఇవ్వాలన్నారు.

## కొందరు ప్రజాప్రతినిధులు భయపెడుతున్నారు

**మహబూబాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
ప్రభుత్వానికి మైనింగ్ శాఖ ద్వారా ఆదాయం వచ్చే క్రమంలోనే కొందరు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఆ గుట్ట తవ్వకాలను అడ్డుకుంటే మహబూబాబాద్‌లో పని చేయలేతని భయభ్రాంతులకు గురిచేస్తున్న కొంతమంది మైనింగ్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వార్తా దినపత్రికలో గుట్ట మాయం అనే కథనం శనివారం రావడంతో స్పందించిన మైనింగ్ అధికారులు వెంటనే అక్రమ తవ్వకాలు జరుపుతున్న గుట్ట ప్రాంతానికి వెళ్లి పనులను నిలిపివేశారు. అనంతరం మైనింగ్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టను తవ్వకాలు జరిపితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదే క్రమంలోనే గుట్టను త్రవ్వకాలు జరుపుతున్న వ్యక్తులు మాట్లాడుతూ గుట్టకు సంబంధించిన పనులు ప్రారంభించక ముందే మా వద్ద అందరూ డబ్బులు తీసుకున్నారని గుట్ట లేదా ఇతర గ్రావెల్ మట్టిని తరలించాలంటే సంబంధిత రెవెన్యూ, మైనింగ్, ఫారెస్టు అధికారుల పర్మిషన్ ఉండాలే కాని గుట్టను అక్కడ నుండి తరలించడం కొరకు కొంతమంది డబ్బులు కూడా తీసుకోవడం జరిగింది.

# కట్టు బట్టలతో అత్త,మామ ఇంటి నుంచి గెంటి వేశారు

ఇల్లందురూరల్,(ప్రభాతవార్త):
ఆస్తీలో వాటా ఇవ్వాల్సి వస్తుందని మా అత్త,మామలైన చీమల నర ్సింహారావు, అనంతమ్మ,ఆడబిడ్డలు,తోట కోడలు కలిసి ఇంటి నుంచి కట్టుబట్టలతో నన్ను,నా కుమారున్ని గెంటి వేశారని చీమల విజయ తన గోడు విలేకర్ల ముందు వెలిబుచ్చారు. విలేకర్ల సమావేశంలో తనకు జరిగిన అన్యాయం గురించి వెల్లడించారు. చెన్నంగులగడ్డకు చెందిన తాను పూబెల్లి గ్రామానికి చెందిన చీమల సురేందర్‌తో గత 12 ఏళ్ళుగ కలిసి జీవిస్తున్నట్లు తెలిపారు.మాకు 10 ఏళ్ళ కుమారుడు ఉన్నరన్నారు.సురేందర్‌కు అప్పటికే వివాహం అయిందని ఈ విషయం తెలసు కున్న భార్య వెంకటలక్ష్మి గోడవపడి విడాకులు తీసుకోని పూర్తిగ నాతోనే జీవిస్తున్నట్లు తెలిపారు.అయితే రెండు నెలల క్రితం సురేందర్



గుండెపోటుతో మృతి చెందాడాన్నారు.అయన చనిపోయిన తరువాత కర్మఖండాలు నిర్వహించాకా ఆచారం ప్రకారం తాను బాబును తీసుకోని పుట్టింటికి వెళ్ళినట్లు తెలిపార.దీన్ని అదునుగా చేసుకోని మా అత్త,మామ,ఆడబిడ్డలు,తోటి కోడలు కలిసి ఇంట్లో ఉన్న అన్ని సామాన్లు తీసుకోని పూబెల్లిలో ఉన్న ఇంటికి తరలించారన్నారు.ఈ విషయం తెలసుకోని ఇంటికి తిరిగి వచ్చి వారిని అడుగగా నీకు ఈ ఇంటికి,ఈ ఆస్తీకి ఏలాంటి సంబంధంల లేదని.నీకు ఆస్తీలో లేదంటు.నీకు ఏలాంటి హక్కులేదని నోటికి వచ్చినట్లు దూషిస్తు ఇంటి నుంచి గెంటివేశారన్నారు.బాలాజీనగర్ పంచాయతీలో రెండు పోర్షన్ల ఇళ్ళు, పూబెల్లిలో మూడె ఎకరాల భూమి ఉందన్నారు.ఈ మొత్తాన్ని మా అత్త, మామలైన చీమల నర ్సింహరావు,అనంతమ్మ, ఆడబిడ్డలు, తోట కోడలు అమ్ముకోని సోమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు.దీనికి నా కుమరుడు,నేను అడ్డుగా ఉన్నానని మా అడ్డు తొలగించుకునేందుకు అన్ని రకాలుగా బెదిరిస్తునట్లు బాధితురాలు విజయ వాపోయ్యారు.దీని పై నాకు నాయ్యం చేయాలని పోలీసులను సైతం ఆశ్రయించామన్నారు.

# జిల్లా యాదవ మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

నేలకొండపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):
ఈ నెల 23వ తేదీన అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్‌హాల్ నందు జరుగనున్న జిల్లా మహాసభను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనర్స య్యయాదవ్, యువ యాదవ మహసభ జిల్లా అధ్యక్షుడు చిత్తారి సింహాద్రియాదవ్ పిలుపు నిచ్చారు. ఈ మహాసభలో వివిధ రాజకీయ పార్టీలలో



పదవులు పొందిన యాదవ ప్రముఖులను సన్మానించనున్నట్లు వారు తెలిపారు. అఖిల భారత యాదవ జిల్లా మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం రాత్రి నేలకొండపలి ్లి నందు జరిగిన సమావేశంలో వారు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్లి మండల యాదవకుల ప్రముఖులు, నాయకులు మన్నె కృష్ణారావుయాదవ్, తెల్లగొర్ల లింగస్వామియాదవ్, యడ్ల తిరుపతిరావు యాదవ్, మల్లెబోయిన శ్రీనివాసరావుయాదవ్, లిక్కి హనుమంతరావుయాదవ్, గోళ్ళ శ్రీనివాసరావుయాదవ్, మన్నె రాధాకృష్ణయాదవ్, గోళ్ళ అనంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటకోత ప్రయోగాలు పకడ్బందీగా నిర్వహించాలి

వైరా,అక్టోబర్15,(ప్రభాతవార్త):
వైరా వ్యవసాయ డివిజన్ రైతువేదిక నందు మండలవారీగా గ్రామస్థాయిలో పంటల దిగుబడి అంచనా నిమిత్తం వ్యవసాయ సహాయ సంచాలకులు వి.బాబురావు నిర్వహించారు. వైరా వ్యవసాయ డివిజన్ పరిధిలోని వైరా, కొణిజర్ల, సింగరేణి, ఏన్కూరు మండలాల్లో నిర్వహించు పంటకోత ప్రయోగాలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వానాకాలం సీజన్ పూర్తై



అక్టోబర్ మొదటి నుండి యాసంగి కాలం ప్రారంభమైనందున వానాకాలంకు సంబంధించిన పంటకోత ప్రయోగాల ఫారాలు ఎటువంటి వెనుకబాటుతనం లేకుండా తక్షణమే సమర్పించాలని తెలుపుతూ యాసంగి పంటల నమోదు ప్రారంభించాలని పంటల వివరాలు నమోదు చేయుట చాలా ముఖ్యమైందని తెలిపారు. ఈ సమావేశంలో వైరా, కొణిజర్ల, ఏన్కూరు, సింగరేణి మండలాల వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రణాళిక శాఖకు చెందిన నాలుగు మండలాల మండల ప్రణాళిక, గణాంక అధికారులు, ఉపగణాంక అధికారి పాల్గొన్నారు.

# ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు

-రూ. 50వేల విలువ గల గంజాయి స్వాధీనం

మణుగూరు క్రైమ్, (ప్రభాతవార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని రాజుపేట క్రాస్‌రోడ్ వద్ద శనివారం అక్రమంగా తరలిస్తున్న రెండున్నర కేజీల నిషేధిత గంజాయిని,ముగ్గురు స్మగ్లర్లను మణుగూరు పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారంతో డీఎస్పీ రాఘవేందర్ రావు ఆదేశాల ప్రకారం సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై రాజ్‌కుమార్,సిబ్బందితో రాజుపేట కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అనుమానస్పదంగా కనిపించగా వారిని తనిఖీ



చేసి విచారించగా చింతూరు మండలం వేక వారిగూడెం గ్రామానికి చెందిన వేక రామకృష్ణ (ఈ వ్యక్తి మణుగూరు బిటిపిఎస్‌లో హోంగార్డుగా పని చేస్తునా ్నడు) మణుగూరు మండలం రామానుజవరం గ్రామానికి చెందిన సాధనాల క్రాంతి,బోడ తరుణ్‌లు ముగ్గురు కలిసి ఒక ముఠాగా ఏర్పాడ్డారు. నింధితుడు రామకృష్ణ చింతూరు నివాసి కావడంతో చింతూరు దగ్గరలోని తుమ్మల గ్రామంలో ఓ వ్యక్తి వద్ద 4 కేజీల గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి మణుగూరు పరిసరాల ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. గంజాయి,బైక్‌ను స్వాదీనం చేసుకుని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రాఘవేందర్‌రావు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిసై,లగ్జరీలకు అలవాటుపడి ఇంటువంటి అక్రమ మార్గాలను ఎంచుకొని జీవితాలను నాశనం చేసుకుంటురన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.50వేలు ఉంటుందన్నారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు,ప్ర వీణ్, రవీంద్ర,హరీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనతో సమాజంలో జీవించాలి

మరిపెడ, అక్టోబర్ 15, (ప్రభాతవార్త):
యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని సిఐ సాగర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో మనలో మార్పు కార్యక్రమంలో భాగంగా గతంలో గంజాయి కేసులు నమోదైన మరిపెడ గ్రామానికి చెందిన 11 మంది నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. చట్టానికి లోబడి తమ జీవితాలను సుఖవంతంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం నేరస్తులను తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ముందు బైండ్ ఓవర్ చేశారు.

## నేరాలు-దారుణాలు

### విద్యుదాఘాతానికి పాడి గేదే మృతి

తిరుమలాయపాలెం,అక్టోబర్ 15, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి పాడి గేదే మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. బచ్చోడు సబ్ స్టేషన్ పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో వనయవసాయ బావుల, బోర్ల మోటార్లకు అందించే విద్యుత్ లైన్‌లో ఇనుప స్థంబాలు ఉండటంతో స్థంభంపాన ఉన్న కాసారం విరిగి అదే స్థంభంపై పడటంతో స్థంబానికి అనుకోగా విద్యుత్ సరఫరా అవుతుండగా హస్నాబాద్ గ్రామానికి చెందిన సన్నాయిల వెంకన్న అనే రైతు పాడి గేదే మేత కోసం వెళ్ళి స్థంబానికి అనుకోగా విద్యుత్ షాక్కు గురై పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందింది. గేదె ఖరీదు సుమారు రూ. 80వేలు ఉంటుందని రైతు వెంకనన్న తెలిపారు. వెంటనే సబ్ స్టేషన్‌కి స్థానికులు సమాచారం అందివ్వగా విద్యుత్‌ను నిలుపుదల చేసి స్థంభంపై ఉన్న కాసారానికి మరమ్మత్తులు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

### ఓసీ పేలుళ్లకు ఇంటిపై పడ్డ బండరాయి - బాలికకు గాయాలు

ఇల్లెందు, (ప్రభాతవార్త):





సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓపెన్ కాస్ట్ పేలుళ్లతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇల్లెందు పట్టణంలోని కళాసిబస్తీలో గల భారతీయ జనతా పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఇంటి పైకప్పుపై ఓపెన్‌కాస్ట్ బ్లాస్టింగ్‌కు పెద్ద రాయి ఎగిరి వచ్చి పడింది. దీనితో ఇంటి పెంకులు విరిగి ఇంట్లో పెద్ద రాయి పడటంతో ఆయన ఆరేళ్ల కూతురు చిన్మయిరెడ్డి భుజంపై గాయమైంది. దీనితో ఆ ప్రాంత వాసులు సహితం ఆందోళన చెందుతున్నారు. సింగరేణి అధికారులు ఓపెన్‌కాస్ట్ పేలుళ్ల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అనేక మార్లు ఆందోళనలు చేసినా మార్పు రాకుండా ఎక్కువ మోతాదులో పేలుడు పదార్థాలను ఉపయోగిస్తుండటంతో గనికి దూరంగా ఉన్న ఇళ్లపై మట్టి, బొగ్గు పెళ్లలు పడుతున్నాయి. ఇప్పటికైనా సింగరేణి అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కళాసిబస్తీ వాసులు కోరుతున్నారు.

### అదృశ్యమైన నిర్మల వైరా చెరువులో మృతదేహంగా లభ్యం



కల్లూరు, అక్టోబర్ 15, (ప్రభాతవార్త
అదృశ్యమైన కల్లూరు పట్టణానికి చెందిన మహిళ నిర్మల (41) మృతదేహం శనివారం వైరా చెరువులో కనిపించడంతో స్థానికులు వైరా ఎస్సై ద్వారా కల్లూరు ఎస్సైకు సమాచారం అందించ ిడంతో బంధువుల సహకారంతో మృతదేహంను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై కొండలరావు తెలిపారు. భర్త చల్లా శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### 5 కేజీల గంజాయి పట్టివేత

వైరా,అక్టోబర్15,(ప్రభాతవార్త):
వైరా సిఐ టి.సురేష్, ఎస్సై వీరప్రసాద్ సమక్షంలో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న గుగులోత్ ప్రసాద్, భూక్యా కృష్ణ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 5 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5 కేజీల గంజాయి, మోటార్ సైకిల్, 2 సెల్‌ఫోన్‌లు స్వాధీనపరుచుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది బ్లూకోల్ట్ కానిస్టేబుల్ బాల్య, హెచ్‌జి ముకేష్, ఏఆర్ హెచ్‌సి జానిలు పాల్గొన్నారు.

# పాఠశాలలో హ్యాండ్ వాష్ డే నిర్వహణ

## బండారుగూడెం పాఠశాలలో పేరెంట్లు, టీచర్స్ సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిధిలోని బండారుగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో పేరెంట్లు, టీచర్స్ సమావేశం శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 60 మంది పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆ విద్యార్థులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన ప్రణాళికను రూపొందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు తల్లిదండ్రులకు తెలిపారు. విద్యకమిటీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావు మాట్లాడుతూ .. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకుని, ప్రత్యేక తరగతులను నిర్వహించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు హ్యాండ్‌వాష్‌డే సందర్భంగా చేతులు శుభ్రపరుచుకునే ఆవశ్యకత గురించి వివరించారు. 7 రకాల పద్ధతుల్లో చేతులు శుభ్రపరుచుకోవాలని అవగాహన కల్పించారు. ఐటీసీ ఎంఎస్‌కే వాష్ ఇనిస్టిట్యూట్ వారి సౌజన్యంతో పీడీఏ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు ఆటల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులందరికి మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంఎస్‌కే వాష్ ఇనిస్టిట్యూట్ ఏపీవో సునీల్‌బాబు, ఏ.నిర్మల, ఎం.సుబ్బయ్య, వై.రాజ్‌కుమార్, వెంకటరావు, ముత్యాలరావు, సందీప్, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వీ.సీతారాం, టీ.వంశీమోహన్, జీ.రవి, ఆయా సోందె తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.





# ముసలిమడుగు ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ప్రణాళిక

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో స్థానికముసలి మడుగు ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల అభివృద్ధికి ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ -3150 గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి విచ్చేశారు. రోటరీ అధ్యక్షులు సూర్యభాస్కర్‌రావు, కార్యదర్శి విజయ్‌కుమార్, మసరమడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటరమణ, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామపెద్దల పంచాయతీ సిబ్బంది పాల్గొని అభివృద్ధికి ప్రణాళిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. సమాజానికి రోటరీ చేస్తున్న సేవలను గురించి కొనియాడారు. తదుపరి రోటరీ అధ్యక్షులు సూర్యభాస్కరరావు మాట్లాడుతూ .. రోటరీ తరుపున ముసలిమడుగు పాఠశాలకు చేయబోతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు 200ల జ్యూట్ బ్యాగులను, నోట్ పుస్తకాలను సర్పంచ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో 20 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలక్ట్ జే.ఏ.దాస్, రోటరీ పూర్వ అధ్యక్షులు షేక్‌భాషా చంద్రశేఖర్‌యాగి, శ్రీధర్, మర్దన శ్రీనివాస్, బసప్ప రమేష్, జలగం చంద్రశేఖర్, సునీల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏసోబు, శ్రీకాంత్, వెన్నాలాస్, ఖాదర్‌వలీ, జ్యూట్ బ్యాంకుల దాత ఏసీఎంఈ రాజు, ముసలమడుగు గ్రామపెద్దలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:
మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని కహల్ ట్రైబల్ సర్వీస్ సొసైటి అనాథ పిల్లల ఆశ్రమంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు పండ్లు, కేక్, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా నిరుపేద కుటుంబంలో జన్మించి భారతదేశానికి రాష్ట్రపతిగా అలాగే శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టను ఇనుమడిపజేసి, భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన అపర మేధావి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని అన్నారు. విద్యార్థులందరూ కూడా అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి, సభ్యులు శ్రీకాంత్, వినోద్, నాగరాజు, పార్థసారథి, చైతన్య, ఆశ్రమ నిర్వాహకులు వేణు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి ఆర్థికసాయం

జనగామ టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:
రాజరాజేశ్వరి వృద్ధాశ్రమానికి జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుషిగపల ఆంజనేయులు రూ. 5 వేల ఆర్థికసాయం, పదిరోజులకు సరిపడా కూరగాయలు అందించి తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారని నిర్వాహకులు మణికుమార్, వంగ భీమ్‌రాజ్ అభినందించారు.

## టిపిసిసి సభ్యులకు ఐడెంటి కార్డులు పంపిణీ



భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా టిపిసిసి సభ్యులుగా ఎన్నుకోబడిన 5 నియోజకవర్గాల సభ్యులకు ఓట్ కార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా అందించారు. ఈనెల 17న ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపధ్యంలో వారికి ఈ కార్డులు అందించారు. టిపిసిసి సభ్యులుగా బుడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, జేబీ శౌరీ, ఎడవెల్లి కృష్ణ, సున్నం నాగమణి, చందా సంతోష్, తాళ్లూరి చంద్రశేఖర చక్రవర్తి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీరామ్ యాదవ్‌లకు ఏఐసీసీ ఎన్నికలకు సంబంధించిన ఐడి కార్డులను అందించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాందాస్ నాయక్, సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీ రామ లక్ష్మణ్, బలుసు సతీష్, దొడ్డిపట్ల సత్యలింగం, బంధం శ్రీనివాస్ గౌడ్, సరేళ్ళ వెంకటేష్, నిట్టా రాజు, పులిగుండాల సర్పంచ్ సోడే చలపతి, ప్రదీప్, సాగర్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.


## కొండెంగ దాడినుంచి ప్రాణాలను కాపాడండి

బచ్చన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:
గత రెండు నెలల కాలం చిన్నరామన్‌చర్ల గ్రామంలో కొండెంగ పిచ్చి చేష్టలు చేస్తూ వాహనదారులపై వృద్దులపై పిల్లలపైన దూకుతూ నానా భీభత్సం సృష్టిస్తుంది. శుక్రవారం ఇద్దరు వృద్దులపై పడి వారిని కిందపడే యడంతో తీవ్రంగా గాయపడ్డారు. చేతలో కర్ర లేకుండా నడవాలంటే ప్రజలు జంకుతున్నారని, తక్షణం అటవీశాఖ అధికారులు స్పందించి చిన్న రామన్‌చర్ల గ్రామంలో కొండెంగను పట్టుకెళ్లాలని బాపురెడ్డి కోరారు.




## పోలీసుల అదుపులో ఉన్న సంతును వెంటనే కోర్టులో హాజరుపరచాలి .. ఆజాద్

చర్ల, ప్రభాతవార్త :
పోలీసుల అదుపులో ఉన్న కామ్రేడ్ సంతును వెంటనే కోర్టులో హాజరుపరచాలని బీకే - ఏఎస్ఆర్ జిల్లా కార్యదర్శి ఆజాద్ డిమాండ్ చేశారు. ఈ నెల 9న ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం దొరమెట్టి గ్రామంలో కామ్రేడ్ సంతుతో పాటు గ్రామస్తులు మణిని అదుపులోకి తీసుకున్నారని అన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వీరికి ఎటువంటి హాని తలపెట్టినా రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న అధికార పార్టీ నాయకులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చర్ల ప్లాటూన్ సీనియర్ దళ సభ్యులు ముచికి బుద్ర అలియాస్ సంతుది ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కిష్టారం ఏరియా చందా గ్రామమని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని వారం రోజులు కావస్తున్నా పోలీసులు ఇప్పటివరకు వారిని అరెస్టు చూపించలేదు. మావోయిస్టు పార్టీ రహస్యాలు చెప్పమని, చిత్రహింసలకు గురి చేస్తూ ప్రాణహానీ తలపెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తక్షణమే పోలీసుల అదుపులో ఉన్న కామ్రేడ్ సంతుతో పాటు మణిని, కోర్టులో హాజరుపరచాలని, లేదంటే అధికార పార్టీ నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆజాద్ పేరిట శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.



## అనారోగ్యంతో విద్యార్థిని మృతి

చర్ల, ప్రభాతవార్త :
అనారోగ్యం కారణంగా విద్యార్థిని మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మారుమూల పూసుగుప్ప గ్రామానికి చెందిన గుండి అశ్విని (14) చర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. స్థానిక గిరిజన హాస్టల్‌లో ఉంటున్న ఈమె గత దసరా సెలవుల్లో స్వగ్రామమైన పూసుగుప్పకు వెళ్ళింది. ఈ క్రమంలో అనారోగ్యానికి గురికావడంతో కుటుంబసభ్యులు ఆమెను చర్లలోని ఓ వైద్యశాలలో చికిత్సలు నిర్వహించినప్పటికి తీవ్ర అనారోగ్యానికి గురై పరిస్థితి విషమించడంతో ఆమె మృతిచెందింది. విద్యార్థిని మృతి విషయాన్ని తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉపాధ్యాయినీలు, పాఠశాల విద్యార్థి మృతిచెందడంతో వారు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.



## టీజీకేఎస్‌యూ మండల నూతన కమిటీ ఎన్నిక



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్స్ అండ్ సిబ్బంది యూనియర్ (టీజీకేఎస్‌యూ) బూర్గంపహాడ్ మండల నూతన కమిటీని శనివారం సభ్యులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా ఏనుగుల వెంకన్న, తోటమళ్ళ పుల్లయ్య, అధ్యక్షుడిగా వెంకటనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పుట్టి రాజేష్, ఉపాధ్యక్షుడిగా సెంకె రాదూగ, సంయుక్త కార్యదర్శిగా తాటి రామారావు, కోశాధికారిగా కువ్వారపు రామకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కోటమర్తి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా నల్లమోతు అనిల్, తాటి కృష్ణ, జమ్మి సాయిరాం, బందెల శ్రీను, మీడియం విజయభాస్కర్, తేజావత్ రవి, ఇర్ప బాబురావు, జుంజూరి చైతన్య, మేకల నర్సింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# అన్నదాతలు జాగ్రత్తలు పాటించి పంటలను కాపాడుకోవాలి

కామేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వర్షం కురుస్తున్నందున కామేపల్లి మండల రైతులకు ఏవో బి తారాదేవి వ్యవసాయ శాఖ పరంగా పలు సలహాలు, సూచనలు శనివారం చేశారు. ఖమ్మం జిల్లాలో ఈ నెల 1 నుండి 14 వరకు సాధారణ వర్షపాతం 73.3మిల్లీ మీటర్లు కాగా ప్రస్తుతం 70.2మిల్లి మీటర్ల వర్షం కురిసింది. నేలలో ఉండే అధిక తేమ వల్ల పత్తిలొత్తి అధిక వర్షాలకు పోషఖాలు మొక్కలకు అందకుండా అడిగింటుకు పోతాయి. కాబట్టి మొక్కల అవసరాన్ని భట్టి ప్రతిలొత్తి ఎకరాకు 20-25 కిలోలు యూరియా, పోటాష్ 10కిలోలు ఎరువులను మొక్కకు 5-6 సెంటి మీటర్ దూరంలో గుంతలు తీసివేయాలి. అధిక తేమ వల్ల నల్లనేలల్లో ప్రతినత మొక్కలకు వేరుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది.



నివారణకు 3గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 1గ్రాము కార్బండజిమ్ లీటరు నీటిలో కలిపి, ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొకనకల పాదుల చుట్టూ నేలపై పోయాలి. నేలలో అదిక తేమ వల్ల ప్రత్తిలొత్తి పూత, పిందె రాలుటకు అనుకూలం. నివారణకు ప్లానోఫిక్స్ 2మిల్లీ మందును 10లీటర్ల నీటికి కలిపి 10రోజుల వ్యవధిలో 2సార్లు పిచికారీ చేయాలి. యాసంగి పంటగా పెసర,కందిని ఈ నెల చివరి వరకు విత్తకోవచ్చు. మిరపలో కాండం కుళ్ళు నివారణకు 1.5గ్రాములు థయోపనేట్ మిథైల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉల్లికోల్లిడు నివారణకు ఫిప్రోనిల్ 2మిల్లి లీటరు మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వరిలో మానిపండు తెగులు నివారణకు ప్రాపికొనజోల్ 1.0మిల్లి లీటరు లేదా టెబునజోల్+ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యుజి 04 గ్రాములు వెన్నులు పైకి వచ్చే దశలో ఒకసారి, వారం రోజుల తర్వాత 2వ సారి పిచికారీ చేయాలి. బ్యాక్టీరియాకు ఎండు తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2మిల్లి లీటరు లేదా వాలిడామైసిన్ 2మిల్లి లీటరు లేదా ప్రాపికొనజోల్ 1మిల్లి లీటర్ లేదా టెబుకోనజోల్ 1మిల్లి లీటరు కార్బండాజిమ్ 1గ్రాము 15రోజులకు ఒకసారి, 2సార్లు మందు ద్రావణాన్ని పిలకలు తడిచేలా పిచికారీ చేయాలి. ప్రస్తుత చల్లటి వాతావరణం వరిలో ఆగ్గి తెగులు సోకుటకు అనుకూలం, కావున నివారణకు ట్రైసైక్లోజోక్లోల్+మాంకోజెట్ 2.5గ్రాములు లేదా ఐసోప్రొథయోలెన్ 1.5మిల్లీ లీటర్ లేదా కాసుగామైసిన్ 2.5మిల్లి లీటరు నీటికి కలిపి



పిచికారి చేయాలి. దోమ పోటు నివాణకు తొల దశలో ఎసిపేట్ 75 ఎస్పీ 1.5గ్రాము, ఉద్రుతి ఎక్కువగా ఉంటే డైనోటెప్యురాన్ 0.4గ్రాములు లేదా బ్యూప్రొపెజిన్ 1.6 మిల్లి లీటర్ లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యు జి 0.6గ్రాములు లేదా ట్రైఫ్లూమెజోపైరిమ్ 0.485మిల్లి లీటర్ కలిపి పిచికారి చేసుకోవాలి. పత్తి :.... పత్తిలొత్తి రసం పీల్చే పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2మిల్లి లీటర్ లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రాములు థయామిథాక్సామ్ 0.2గ్రాము లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25మిల్లి లీటర్ కలిపి కూడా పిచికారి చేసుకొవచ్చును. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు 30గ్రాము కాపర్ ఆక్సీ క్లోరైడ్, 1గ్రాములు స్ట్రెప్రోస్ట్రెప్రోసైక్లిన్క్ లేదా ప్లాంటోమైసిన్ను 10లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ప్రత్తిలొత్తి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించుటకు ఎకరాకు 4లింగాకర్షకర్ష బుట్టలుట్ట ఏర్పాటు చేసుకోవాలి. పురుగు ఉద్రుతిని బట్టి వేపనూనె (1500 పిపియం) 5మిల్లి లీటరు లేదా క్వినాల్ పాస్ 2మిల్లి లీటరు లేదా థయోడికార్బ్ 1.5గ్రామ లేదా ఇమామెక్టినిక్ట బెంజోయేట్ 0.5గ్రామ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. తలమాడు లేదా టొబాకోస్ట్రీక్ వైరష్ తెగులు సోకిన మొక్కల కొమ్మల్లో ఎదుగుదల ఆగిపోయి గిడసబారుతాయి. మిగిలిన మొక్క భాగాల్లో పెరుగుదల మామూలుగానే ఉండి, తెగులు వ్యాపించిన కొమ్మకు ఉన్న మొగ్గలుగ్గ ఎండి రాలిపోతాయి. ఈ వ్యాధి తామర పురుల ద్వారా ఎక్కువగా వ్యాపిస్తుంది. కావున తామర పురుగుల నివారణకు పిప్రోనిల్ 2మిల్లీ లీటరు లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రాము లేదా థయామిథాక్సామ్ 0.2గ్రాము లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మిల్లి లీటరు లేదా డైపెన్ థయురాన్ 1.25గ్రాములు లీటరుకి కలిపి వారం రోజుల వ్యవధిలో 2సార్లు మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి. పత్తిలొత్తి బ్యాక్టీరియా నల్లమచ్చ, కాయకుళ్ళు తెగులు నివారణకు తెగులు ఉదృతిని బట్టి 3-4ట్టి పర్యాయాలు 15రోజుల వ్యవధిలో 10లీటర్ల నీటికి స్ట్రెప్టోస్ట్రెపస్టోసైక్లినిక్ లేదా సౌషామైసిన్ లేదా ప్లాం టామైసిన్ 1 గ్రామ, కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలి. పెసర :..... యాసంగి పంటగడా పెరస రకాలైన ఎమ్‌జిజి 285, ఎమ్‌జిజి 347, ఎమ్‌జిజి 348, ఎమ్‌జిజి 351, డబ్ల్యుజిజి 37, డబ్ల్యుజిజి 42, టీఎమ్ 96.2లను అక్టోబర్ చివరి వరకు విత్తుకోవచ్చు. మిరప :..... తామర పురుగుల నివారణకు పిప్రోనిల్ 2.మిల్లి లీటరు



లేదా స్పైన్ టోరం1మిల్లి లీటరు లేదా సైయాన్ ట్రానిలిప్రోల్ 1.2గ్రాములు లేదా స్పైనోశాడ్ 0.25మిల్లి లీటరు లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రాములు లేదా థయాక్లోప్రిడ్ 0.6గ్రాములు లేదా ఇమామెక్టినిక్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటిలో కలిపి ఆకుల క్రింది భాగం తడిసేలా పిచికారి చేయాలి. మిరపలో పొగాకు లద్దె పురుగు నివరాణకు థయోడికార్బ్ 1గ్రాములు లేదా నోవల్యురాన్ 0.75మిల్లి లేదా ఫ్లూబెండామైడ్ 0.4గ్రాము మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మిరపలో కాండం కుళ్ళు నివారణకు 1.5గ్రాముల థయోపనేట్ మిథైల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ప్రస్తుతం బ్యాక్టీరియాఆకుపచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కాపర్ క్లోరైడ్ 30గ్రాములు, స్ట్రెప్రోస్ట్రెప్టోసైక్లినిక్ 1గ్రాములు ను 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. నారుమడిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలి. మిరపలో అధిక వర్షాలకు వేరుకుళ్ల సోకినట్లయితే నివారణకు 3గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5గ్రాములు రెడోమిల్ ఎంజడ్ లీటరు నీటికి కలిపి పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి.

# పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

## - మానుకోట డిఎస్పీ సదయ్య

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించే గ్రూపు 1 వ్రాత పరీక్షలకు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మానుకోట డిఎస్పీ సదయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రూపు 1 పరీక్షలు నిర్వహించే ప్రభుత్వ పాఠశాలను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా పరిధిలోనే 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయగా 4,152 మంది అభ్యర్ధులు హాజరు కానున్నారని జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 120 మందితో బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలు, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య వివరాలు ఫాతిమా హైస్కూలులో 240 మంది, గాదె రుక్మారెడ్డి హైస్కూలులో 288, శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల నందు 216, అనంతారం మోడల్ స్కూల్‌లో 240, ఎస్వీ విద్యాలయం పాఠశాల 216, ప్రభుత్వ డిగ్రీ కళాశాల 240, నలంద డిగ్రీ కళాశాల 360, సాంఘీక



సంక్షేమ గురుకుల కళాశాలలో 312, తక్షశిల పాఠశాలలో 288, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240, ఏకశిల పాఠశాలలో 240, మదర్‌థెరిసా ఎ కళాశాలలో 192, సమత డిగ్రీ కళాశాలలో (తొర్రూరు) 552, శ్రీరామ డిగ్రీ కళాశాలలో (తొర్రూరు) 312 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఆయన వెంట పట్టణ సిఐ సతీష్, తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య సూత్రాలు పాటించాలి

## సర్పంచ్ మర్రి తిరుపతిరావు



ప్రభాతవార్త, బోనకల్, అక్టోబర్ 15 ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆళ్లపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు సూచించారు. గర్భిణులు, బాలింతలకు ప్రతి నెలా ఇచ్చే టీకాలు క్రమం తప్పకుండా వేసుకుని హెల్త్ పరంగా ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో హెల్త్ ఇమేజెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ శుక్ర, మంగళవారంలో జరిగే డ్రైడే ఫ్రైడే సందర్భంగా ఏర్పాటు చేసే అవగాహనా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ కార్యక్రమంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి పరశురాం, ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి, అంగన్వాడీ టీచర్లు పద్మ, హుస్సేన్ బి, గౌరమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తాం

## - పాలకుర్తి బిజెపి ఇంచార్జి సోమయ్య



తొర్రూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త: భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలం ఆశయాలను కొనసాగిస్తామని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకొని పట్టణ శాఖ అధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని భరతమాత గరి ్వంచదగ్గ గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. భారత శాస్త్ర సాంకేతిక రంగాలలో కలాం చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిపాటి రాంమోహన్ రెడ్డి, పూసల శ్రీమాన్, వెంకన్న, మంగళంపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజ్‌కుమార్, జలగం నవీన్, భరత్, వినయ్ శర్మ, నవీన్, గంధం రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కలాం సేవలు చిరస్మరణీయం

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్

శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిజ్ఞాన పితామహుడు, మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం అని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. భారత రక్షణశాఖకు ఎన్నో క్షిపణులను అందచేసి క్షిపణి రంగాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెర్ల రమేష్, శ్రీరామ్ నవీన్, రాజశేఖర్, లాలయ్య, వీరస్వామి, నరేష్, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సహాయ కార్మిక కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో సంక్షేమ పథకాలను మెరుగుపర్చాలని, ప్రమాదశాత్తు చనిపోయిన కార్మికుడికి ప్రస్తుతం ఇస్తున్న రూ.6 లక్షల 30 వేల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, మ్యారేజ్ గిఫ్టులు రూ.30 వేల నుంచి రూ.లక్షకు పెంచాలని, మెటర్నిటీ గిఫ్టు కింద రూ.30 వేల నుంచి రూ.50 వేలకు పెంచాలని, సాధారణ మరణాలకు రూ.1.30 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను మంజూరు చేయాలని, 50 ఏళ్లు దాటిన ప్రతీ కార్మి కుడికి రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గోపాలరావు, కందగట్ల సురేందర్, బూరుగుగడ్డ వెంకటమ్మ, ఈదునూరి సంజీవరావులు పాల్గొన్నారు.

## మైనార్టీ స్కాలర్‌షిప్ ధరఖాస్తుకు గడువు తేదీ పెంపు

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



కేంద్ర మైనార్టీ మంత్రిత్వ శాఖ 2022-23 విద్యా సంవత్సరానికి గాను మైనార్టీ విద్యార్థులకు అందిస్తున్న ప్రీ మెట్రిక్, బేగం హజరత్ మహల్, పోస్టు మెట్రిక్, మెరిట్‌కం మీన్స్ స్కాలర్ షిప్‌లకు గడువు తేదీని నెల రోజుల పాటు పెంచాలని కోరుతూ జాతీయ మైనార్టీ కమిషన్, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా మైనార్టీ అధికారులకు యాకూబ్‌పాషా వినతి పత్రాలు అందించిన నేపధ్యంలో ఈ నెల 31వ తేదీ వరకు ఆ స్కాలర్‌షిప్‌ల గడువుతేదీని పెంచుతూ మైనార్టీ మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన విద్యార్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 8520860785 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## అగ్రికల్చర్ ఇన్‌పుట్ డిప్లమా డీలర్లకు అవగాహన

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:




ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఇన్‌పుట్ డిప్లమా డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. వరికి బదులుగా ఆయిల్‌పామ్, కూరగాయలు, ఉద్యానర పంటలు, మల్బరీ సాగు డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, ప్రయత్నామాయ పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న అన్నారు. జిల్లాలో 1,23,235 ఎకరాల్లో అన్ని రకాల ఉద్యానర పంటలు, ఆయిల్‌పామ్, మిరప, కూరగాయలు, మామిడి, తైవాన్ జామ, బొప్పాయి, అరటి, కోకో, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, సీతాఫలం, సపోట, పనస, నిమ్మ, బోడ కాకర, గోరు చిక్కుడు, దోస, మునగ, ఆకుకూరల సాగు, పూలు, బోర్డర్ పంటలుగా బీమా వెదురు, శ్రీగంధం, టిష్యూ కల్చర్ టేకు సాగు ఉందని అన్నారు. తేనెటీగల పెంపకం, సేంద్రీయ సాగు జరుగుతుందన్నారు. మరో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్, ఉద్యాన, మల్బరీ పంటల సాగుకు అనువైన నేలలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌పుట్ డీలర్లు తిప్పారెడ్డి దామోదర్‌రెడ్డి, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పాఠశాలలో అబ్దుల్‌కలాం జయంతి

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:

మండలంలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏపీజే అబ్దుల్‌కలాం జయంతిని నిర్వహించారు. డీఈవో సోమశేఖరశర్మ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిరాణి, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, ఉప సర్పంచ్ రమేష్, విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్, సీఎంవో సైదులు, టీచర్లు ఇన్నయ్య, సుజాత, సరస్వతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సహపంక్తి భోజనాల్లో పాల్గొన్న రజాక్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో కనకదుర్గదేవి దసరా నవరాత్రులు ముగిసిన సందర్భంగా శనివారం రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఓటు జీఎం రమేష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పీవీకే గనుల ఏజెంట్ రవీందర్, ఎసేఎస్వో రమణారెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్‌సెక్రటరీ సుద్దాల నరసింగం, ఇన్‌స్పెక్టర్లు రామ సుబ్బారావు, కారుకూరి రాజయ్య, జమేదార్ బాలాజీ, టీబీజీకేఎస్ కోశాధికారి గోపు కుమార్, జనార్ధన్ రావు, విజయ్‌కుమార్, మైన రాజేష్, బాలాజీ, చంద్రశేఖర్‌రావు, సుబ్బారావు, చంద్రమోహన్, తుడి కిరణ్, హరీష్, నాగేష్, రాజేష్, ఏఎం శివ, రాం సందీప్, శ్రీనివాసరావు, నూకరాజు, మారుతమ్మ, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ ఈశ్వర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

సుజాతనగర్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల తహసీల్దార్ సునీల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశ 11వ రాష్ట్రపతిగా అబ్దుల్‌కలం ఎనలేని సేవలు అందించారన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్‌కలాం భారత అణురంగంలో అత్యున్నత స్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పరిటాల చంద్రశేఖర్, నరసింహారావు, ప్రిన్సిపాల్ సీతారాంప్రసాద్, సాంబశివరావు, ఏవో శ్రీకాంత్, హెచ్‌వోడీలు బాబురావు, ఉపేందర్, మునీర్, కృష్ణమోహన్, వెంకటేశ్వరరావు, రవికిరణ్‌లు పాల్గొన్నారు.

## గ్రూప్1 పరీక్షా కేంద్రాలను సందర్శించిన అధికారులు

పాల్వంచ క్రైం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:

ఆదివారం పాల్వంచలో జరగనున్న గ్రూప్1 పరీక్ష కేంద్రాలను మున్సిపల్ కమిషన్ చింతా శ్రీకాంత్, పోలీసులు పరిశీలించారు. మొత్తం పట్టణంలో 6 సెంటర్లు, రూరల్‌లో 2 సెంటర్లు కలిపి మొత్తం 8 కేంద్రాల్లో 3220 మంది అభ్యర్థులు హాజరవుతారని, వారికి ఎలాంటి అసౌకర్యంకలగకుండా చూడాలని సూచించారు.




## సింగరేణి, సీఎంపీఎఫ్ అధికారుల ద్వైపాక్షిక సమావేశం

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



సింగరేణి హెడ్డాఫీస్‌లో డైరెక్టర్ పా చంద్రశేఖర్ ఛాంబర్‌లో శనివారం కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సీఎంపీఎఫ్ అధికారులతో సింగరేణి యాజమాన్యం ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టు ఉద్యోగుల సీఎంపీఎఫ్ నిల్వల వివరాలు త్వరితగతిన తెలిపేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఇరు వర్గాల అధికారులు చర్చించారు. సింగరేణి అధికారులు ప్రతిపాదించిన విధానానికి సీఎంపీఎఫ్ అధికారులు సానుకూలంగా సనపదించారు. కాంట్రాక్టు ఉద్యోగుల పీఎఫ్ రికవరీ వివరాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్‌లు బసవయ్య, ఆనందరావు, జీఎం ఫైనాన్స్ సుబ్బారావు, ఏజీఎం పర్సనల్ కవిత నాయుడు, డీజీఎం ఐటీ హరిశంకర్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు కష్టపడి చదవాలి: డైరెక్టర్

కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



విద్యార్థినులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సింగరేణి డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ అన్నారు. సింగరేణి సంస్థ, సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఎస్టీ బాలికల వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ జీఎంలు ఆనందరావు, బసవయ్య, అసోసియేషన్ నాయకులు ఆంతోటి నాగేశ్వరరావు, భూక్యా నాగేశ్వరరావు, ఆంగోత్ భాస్కర్‌రావు, డీజీఎం ధన్వాల్ శ్రీనివాస్, ఏజీఎం శ్రీకాంత్, సీనియర్ పీవో గట్టు స్వామి, మాజీ డైరెక్టర్ సలాకుల శంకర్, మోరె రమేష్‌లు పాల్గొన్నారు.

## మరోసారి గిరిజనులను మోసం చేసిన కేసీఆర్

సుజాతనగర్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



గిరిజనులకు గిరిజనబంధు, 10 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తానని మునుగోడు ఉప ఎన్నికల సాక్షిగా హామీ ఇచ్చి నేటికి పది రోజులు అయినా దాని ఊసే లేదని బీజేపీ మండల అధ్యక్షుడు రాజేష్ నాయక్ అన్నారు. సూజాతనగర్ మండల కేంద్రంలో బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రాజీనామా చేసి ఉప ఎన్నిక వస్తేకానీ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు కొత్త పథకాలు, కొత్త స్కీములు గుర్తుకొస్తాయని, అక్కడ ఎన్నిక అయిపోగానే వాటిని పక్కన పడేయటం ఆనవాయితీగా మారిపోయిందని ఎద్దేవ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కూడా రాజీనామా చేసి కొత్తగూడెం అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, బూరుగు ప్రసాద్, చల్లా వెంకటేష్, కొల్లి పవన్‌కుమార్, నరేష్, నరసింహారావు, ముక్తి సత్యనారాయణలు పాల్గొన్నారు.




## ఘనంగా సాయిధరమ్‌తేజ్ జన్మదిన వేడుకలు

పాల్వంచ, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



మెగా మేనల్లుడు సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ బాబు పుట్టినరోజు వేడుకలను ఖాసీం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పాల్వంచ గట్టాయిగూడెం అభయాంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఒడ్డుగూడెంలోని ఖాసీం ఇంటి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈకార్యక్రమంలో సిద్దు, రహీం, మస్తాన్, బాలాజీ, బాషా, రసూల్, మోలా, హరీష్, సారయ్య, సందీప్‌లు పాల్గొన్నారు.

## 30న మాదిగల అలయ్‌బలయ్‌ను విజయవంతం చేయండి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేసన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ హాల్‌లో జరగబోయే మాదిగల అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత మాదిగ యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో... జిల్లా నుంచి మాదిగ ప్రజాప్రతినిధులు, మేధావులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చిన్నారి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం పూజారి నర్సింహామూర్తి కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని చిన్నారి కృష్ణవేదత్రయి ఆశీర్వదించారు. శనివారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో దేవస్థానం కమిటీ సభ్యులతో పాటు ఆయన పాల్గొని చిన్నారిని ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బండి లక్ష్మణ్, మేడిది సంతోష్‌గౌడ్, మిర్యాల కమలాకర్, కనగాల రాంబాబు, చందు నాయక్, సూరత్ మురళి గాంధీ, చెరుకు శేఖర్, పాండురంగాచారీ, రెడ్డిమళ్ల వెంకటేశ్వర్లు, కబీర్, మల్లెల నాగేందర్‌లు పాల్గొన్నారు.

# గాడితప్పుతున్న విద్యావ్యవస్థ కథనానికి స్పందన

### -ఎంఈవో పాఠశాలల సందర్శన

ములకలపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



పాఠశాలల పర్యవేక్షణ లోపంతో మండలంలో విద్యావ్యవస్థ గాడితప్పుతుందనే కోణంలో 'గాడితప్పుతున్న విద్యావ్యవస్థ' అనే శీర్షికన 'వార్త' దినపత్రికలో శనివారం కథనం ప్రచురితమైంది. దీనికి మండల విద్యాశాఖాధికారి శ్రీరామమూర్తి స్పందించారు. మండల పరిధిలోని జీపీఎస్ గుట్ట గూడెం, యూపీఎస్ చాపరాలపల్లి, యూపీఎస్ రామచంద్రాపురం, జీపీఎస్ కుమ్మరిపాడు తదితర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించి అక్కడ విద్యార్థుల ప్రగతి సామర్థ్యాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని వచ్చిన ఫిర్యాదులపై ఆయన సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులను మందలించి ఇకపై సకాలంలో పాఠశాలలకు హాజరై విద్యార్థుల విద్యపై దృష్టి సారించాలని ఆదేశించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని ఆయన పరీక్షించారు. బ్లాక్‌బోర్డుపై విద్యార్థులు చదివిన పాఠ్యాంశాలను రాయించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించినా, సమయపాలన పాటించక పోయినా శాఖాపరమైన చర్యలు తప్పవని పాఠశాలల ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఎప్పటికప్పుడు పాఠశా లలను పర్యవేక్షణ చేయడం జరుగు తుందని, పర్యవేక్షణ సమయంలో ఎవరు అందు బాటులో లేకపోయినా వారిపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## బావిలో దూకి విద్యార్థిని బలవన్మరణం

ములకలపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



బావిలో దూకి ఓ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ రాజాపురంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. రాజా పురం గ్రామానికి చెందిన నాగబాబు, లలిత దంప తులకు లక్ష్మీదేవి, రమాదేవి ఇద్దరు కవల పిల్లలు. వీరు గండుగులపల్లిలోని ఏకలవ్య కళాశాలలో ఇంటర్ ప్రథమ ఏడాది ఎంపీసీ చదువుతున్నారు. దసరా సెలవులుకు ఇంటికి వచ్చిన వీరిద్దరూ తిరిగి కళాశాలకు చేరుకోకపోవడంతో శుక్రవారం ఉదయం కళాశాల నుంచి నాగబాబుకు ఫోన్ వచ్చింది. పిల్లలను వెంటనే కళాశాలకు పంపాలని కోరడంతో రమాదేవి, లక్ష్మీదేవిలను కళాశాలకు వెళ్లేందుకు తయారుకావాలని చెప్పి పొలానికి వెళ్లాడు. చిన్నకుమార్తె లక్ష్మీదేవి కళాశాలకు వెళ్లేందుకు రెడీ కాగా రమాదేవి(16) బహిర్భూమికి అని చెప్పి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు శుక్రవారం నుంచి రమాదేవి ఆచూకీ కోసం గాలిస్తుండగా శనివారం సాయంత్రం ఇంటి దగ్గరలోని బావిలో శవమై కనిపించింది. కళాశాలకు వెళ్లాలంటే భయపడే తమ కుమార్తె బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మయ్య కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సింగరేణి డైరెక్టర్‌ను సన్మానించిన నాయకులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:



సింగరేణి మహిళా జూనియర్ కాలేజీలో మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను ఈ విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేసినందుకు సింగరేణి డైరెక్టర్ (పా) చంద్రశేఖర్‌ను తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ ఆధ్వర్యంలో సన్మానించారు. లెక్చరర్లు, హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్లతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉమెన్స్ జూనియర్ , డిగ్రీ కాలేజీలో, హాస్టల్‌లో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కర్లు అతి తక్కువ వేతనాలతో పెరిగిన ధరలతో అనేక ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస, రాజేష్, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ 82వ వర్ధంతి

ఆళ్ళపల్లి ప్రభాతవార్త:



కొమరం భీమ్ 82వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రైతు వేదికలో పాయం రమేష్ అధ్యక్షతన కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పిటిసి కొమరం హనుమంతు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాట్లాడుతూ కొమరం భీమ్ తెలంగాణ రాష్ట్రంలో అదిలాబాద్ జిల్లాలో జన్మించారని, ఆదివాసీ హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అలుపెరుగని వీరుడు కొమరం భీమ్ అన్నారు. కొమరం భీమ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని అడుగుజాడల్లో నడవాలని మన ఆదివాసీ కుటుంబాలలో యువతకు అవగాహన కల్పించి కొమరం ఆశయాలను స్ఫూర్తిగా చేస్తూ ముందుకు నడిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షుడు పాయం నరసింహారావు, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, వెంకటకృష్ణ, సర్పంచ్ కొమరం శంకర్ బాబు, ఉపాధ్యాయులు చాట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:

ఆదివారం ఉదయం జరగనున్న గ్రూప్1 ప్రిలిమినరీ రాత పరీక్షా



కేంద్రాలను శనివారం రాత్రి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సందర్శించారు. ముందుగా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సింగరేణి మహిళా కళాశాల, పాల్వంచలోని డీఏవీ పబ్లిక్ స్కూల్, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షా కేంద్రాలను సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ప్రిలిమినరీ పరీక్షకు హాజరుకాబోయే అభ్యర్థులకు ఎస్పీ వినీత్ శుభాకాంక్షలు తెలిపారు.



# బదిలీ వర్కర్ అభ్యర్థులకు కౌన్సిలింగ్



కొత్తగూడెం, అక్టోబర్ 15 – ప్రభాతవార్త: సింగరేణిలో 665 బదిలీ వర్కర్ (అండర్ గ్రౌండ్) ఎస్టీ స్పెషల్ డ్రైవ్‌లో నియమితులైన అభ్యర్థులకు సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించారు. మొదటి విడతలో 310 మంది అభ్యర్థులకు ఆఫీస్ ఆర్డర్ ఇచ్చారు. రెండో విడతలో 180 మంది హాజరుకావాలని సమాచారం ఇవ్వగా, 172 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సంస్థ నిర్వహించిన బదిలీ వర్కర్ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందుకు జీఎం పర్సనల్ ఆనందరావు అభినందనలు తెలిపారు. సింగరేణిలో ఉద్యోగం పొందుతున్న ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేసి తమ కుటుంబానికి, సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వీరికి ఏపీఏ, ఆర్జీ1, బీహెచ్‌పీఎల్, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లోని వీటీసీలో ట్రైనింగ్ ఉంటుందని, తరువాత కౌన్సిలింగ్‌లో వారు ఎంపిక చేసుకున్న ఏరియాలకు రిపోర్టు చేయడం జరుగుతుందని అన్నారు. బదిలీ వర్కర్ పోస్టింగ్‌లు ఈ కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించి తమకు అనువైన ఏరియాకు ఎంచుకునే వెసలుబాటు కల్పించిన యాజమాన్యానికి అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డీజీఎం పర్సనల్ అజయ్‌కుమార్, డీజీఎం పర్సనల్ హెచ్ఆర్‌డీ మంచాల శ్రీనివాస్, ఏజీఎం ఐఈ బొజ్జా రవి, పర్సనల్ మేనేజర్ వరప్రసాద్, డీవైపీఎం సీవీవీఎస్ మూర్తిలు పాల్గొన్నారు.



## రక్షణ అత్యంత ముఖ్యం

### నవతరం ఉద్యోగులపైనే సంస్థ భవిత

### మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో ఏరియా జీఎం జి.వెంకటేశ్వర్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15: ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికే ప్రాధాన్యం ఇవ్వాలి, రక్షణ అత్యంత ముఖ్యమైన అంశం అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం రక్షణ తనిఖీ బృందంతో కలిసి మణుగూరు ఓసీ సందర్శించి రక్షణ చర్యలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 28 వరకు సింగరేణి వ్యాప్తంగా 53వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నవతరం ఉద్యోగులపైనే సింగరేణి సంస్థ భవిత ఉందన్నారు. ప్రతి ఒక్కరు రక్షణకు అత్యంత ప్రాముఖ్యం ఇవ్వాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తే లక్ష్యం అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం పని ప్రదేశాల్లో రక్షణ చర్యలకు తొలి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తొలుత సింగరేణి కళాకారులు ప్రదర్శించిన కనువిప్పు అనే రక్షణ సందేశాత్మక నాటిక అందర్నీ ఎంతగానో ఆలోచింప జేయగా నటీనటులకు అధికారులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ తనిఖీ బృందం అధికారులు జీఎం ఎల్వీ సూర్యనారాయణ, బాలరాజు, డి.లలిత్‌కుమార్, బి.శంకర్‌రావు, జె.చంద్రశేఖర్, ఎస్.ధనుజయరెడ్డి, డేవిడ్, భాస్కర్‌రావు, రాజునాయక్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, బి.శ్రీనివాసచారి, బి.రవీందర్, బి.రాజేశ్వర్‌రావు, భాస్కర్, అనిల్, జేవీ రమణ, ఫిజిరాల్డ్, అవినాష్, కోటా శ్రీనివాసరావు, ఇతియాజ్‌పాషా, సాగర్, రెడ్డి బాబు పాల్గొన్నారు.



## ఐటిడిఏలో హ్యాండ్‌వాషింగ్ డే సందర్భంగా ర్యాలీ

భద్రాచలం ప్రభాతవార్త: ప్రతి మనిషి ఉదయం లేచిన దగ్గర నుండి సాయంత్రం వరకు ఏదో ఒక పని మీద తన దృష్టి నిలిపి, పని అయ్యేంతవరకు పట్టువదలని విక్రమార్కుడిలా పనులు చేస్తూ ఉండడం సహజమని, అలాగే సుచి, శుభ్రత పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. శనివారం అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఏపీ కోర్, యూనిసెఫ్ సంయుక్తంగా నిర్వహించిన హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా ఐటిడిఏ ఆవరణలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషి పని ఒత్తిడి వలన ఎటువంటి ఆలోచనలు లేకుండా పనులు చేసి శుభ్రత పాటించకుండా ఉండటం వలన హానికరమైన రోగాలు సంక్రమిస్తాయని, అందుకు పని చేసిన వెంటనే చేతులు శుభ్రంగా కడుక్కొని సుచి శుభ్రతను పాటిస్తే ఎటువంటి రోగాలు సంక్రమించవని, అందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతను పాటించి దాని గురించి పదిమందికి తెలియజేయాలని, ఈ సందర్భంగా ఏపీ కోర్, యూనిసెఫ్ సభ్యులకు సూచిస్తూ, మారుమూల మండలాలైన గ్రామాలలో ప్రతి ఇంటింటికి తిరిగి దీని యొక్క ప్రాముఖ్యతను ఆదివాసీ గిరిజనులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా శనివారం దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లోని 36 మారుమూల గ్రామాలలో మైక్ ద్వారా గ్రామ గ్రామాన తిరుగుతూ, ఇంటింటికి తిరిగి దీని యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తా మని బృందం సభ్యులు పిఒకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, ఏవో భీమ్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, బృందం సభ్యులు సుధీర్, కాళేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానం పెంపొందించుకోండి



-నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కోరారు. భారత మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మండల పరిధిలోని బ్రహ్మాలకుంట గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పుస్తకదాత మనోహర్‌రెడ్డితో కలిసి శనివారం ఎమ్మెల్యే సండ్ర నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ గ్రంథాలయంలో కొంత సమయం కేటాయించాలని తెలిపారు. మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తమిళనాడు లోని రామేశ్వరం వద్ద చిన్న గ్రామంలో జన్మించి ది మిస్సైల మ్యాన్ ఆఫ్ ది ఇండియాగా బిరుదును సంపాదించిన అబ్దుల్ కలాం ప్రపంచ జ్ఞాన గని అని కొనియాడారు. భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా ఆయన ముఖ్యంగా యూనివర్శిటీలు, కళాశాలలను, స్కూళ్ళను సందర్శించి విద్యకి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, కలలు కని కలలను సాకారం చేసుకోవాలన్న అలా మాటలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని అన్నారు. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన పుస్తకదాత కట్యూరి మనోహర్‌రెడ్డి, ఏసిపి వెంకటేష్, సిఐ హనోక్, ఎస్సై సూరజ్, కల్లూరు ఎస్సై కొండలరావులను ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల లక్ష్మణరావు, భూక్యా ప్రసాద్, కృత్తియ, పసుమర్తి వెంకటేశ్వర్‌రావు, ముక్కెర భూపాల్‌రెడ్డి, చింతనిప్పు సత్యనారాయణ, చీకటి రామారావు తదితరులున్నారు.

## కాంట్రాక్టు పద్ధతిన స్పెషలిస్టు వైద్యుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం, అక్టోబర్ 15 – ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులనూ ఆహ్వానిస్తున్నట్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ జి.రవిబాబు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రి, భద్రాచలం, మణుగూరు ఏరియా ఆస్పత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పాల్వంచ, బూర్గంపాడు, అశ్వారావుపేట, ఇల్లెందు ఆస్పత్రుల్లో ఎంబీబీఎస్, స్పెషలిస్టు వైద్యులను కాంట్రాక్టు పద్ధతిన నియమించేందుకు నిర్ణయించారన్నారు. ఎంబీబీఎస్ పోస్టునకు రూ.52,351, స్పెషలిస్టు వైద్యులను రూ. లక్ష వేతనంగా చెల్లిస్తామని, ఏరియా ఆస్పత్రి భద్రాచలం, అశ్వారావుపేట, బూర్గంపాడు, ఇల్లెందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆసక్తి ఉన్న గైనకాలజిస్టు, అనెస్తీయా స్పెషలిస్టు వైద్యులకు వేతనంగా రూ.1,50,000 నుంచి రూ.2 లక్షల వరకు వేతనం చెల్లించేందుకు కలెక్టర్ నిర్ణయించారు. ఈ వైద్యుల పోస్టులకు అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు జిల్లా ఆస్పత్రుల సూపరింటెండెంట్ ప్రధాన కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులు, తల్లిదండ్రులతో డీఈవో సమావేశం



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15 – ప్రభాతవార్త: మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంపై శనివారం డీఈవో సోమశేఖరశర్మ విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాలు పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంపై సంపూర్ణ అవగాహన ఉండటం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిరాణి, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్లు శౌరి ఇన్నయ్య, సరస్వతి, సుజాత, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్, సీఎంవో సైదులు పాల్గొన్నారు.

## ఆదివాసీ, గిరిజనులకు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



మోదీ ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనుల అటవీ హక్కులకు సంబంధించి తీసుకువచ్చిన వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేయాలని ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య, ఆవునూరి మధు డిమాండ్ చేశారు. శనివారం మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆదివాసీ, గిరిజన ప్రజా వ్యతిరేక అటవీ చట్టాలు 2022ను వెంటనే రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా సమావేశంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఈ సమావేశాలకు హాజరైన నర్మదా బచావో ఆందోళన ఉద్యమకారులు మేధా పట్కార్‌ను కలసి పలు విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ ఝాన్సీ, మండల వెంకన్న, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బస్తీదవాఖానను ప్రారంభించిన మేయర్, మున్సిపల్ కమిషనర్

**కార్పొరేషన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**
తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ, ఖమ్మం నగర పాలక సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను శనివారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో మరిన్ని బస్తీ దవాఖానాను దశలవారీగా ఏర్పాటు చేస్తామన్నారు. బస్తీ దవాఖానాలో ఒక డాక్టర్, ఒక స్టాఫ్‌నర్స్,ఒక నర్స్‌తోపాటు మందులు, రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు.సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు ఉదయం 9



గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారని, ఈ బస్తీ దవాఖానా చుట్టు పక్కల ప్రాంతాల స్థానికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, డాక్టర్ రాంబాబు, స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.






## షేక్ మక్బుల్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

**కార్పొరేషన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**
మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని శనివారం 23వ డివిజన్ కార్పొరేటర్, హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ షేక్ మక్బుల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై మాట్లాడారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన వ్యక్తం అబ్దుల్‌కలాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నగర మైనార్టీ అధ్యక్షులు యండి షంషుద్దీన్, నగర మైనార్టీ నాయకులు ఎండి సమీ, అబ్దుల్ రహీం, షేక్ ఇలియాజ్ పాష, టౌన్ యూనియన్ ప్రెసిడెంట్ షఫి, 23వ డివిజన్ ప్రధాన కార్యదర్శి జివివిఎల్ నర్సింహారావు, మునీర్, ఉమర్,మురళి యాకూబ్, ఖాదర్, మజార్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-ఎంబీ నర్సారెడ్డి**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
జిల్లా మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న తగిన వేతనాలు ఇవ్వకుండా చాలిచాలని వేతనాలతో పని ఎలా చేస్తారనీ ఆయన ప్రశ్నించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం జీవో ప్రకారం రూ.26 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ సౌకర్యం కూడా కల్పించాలని, ఐదు సంవత్సరాలు దాటిన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, తెల్లవారుజామున వస్తున్నటువంటి ఈ కార్మికులకు రక్షణ సౌకర్యాలు చేపట్టాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిఐటియు జిల్లా మహాసభలు నవంబర్ 1, 2 తేదీలలో భద్రాచలంలో జరుగుతున్నాయని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ శ్రామిక మహిళ కార్యదర్శి మర్లపాటి రేణుక సిఐటియు టౌన్ నాయకులు, ఎన్.నాగరాజు, జి.లక్ష్మీకాంత్, డి.రామకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కాపుల రవి, కృష్ణర్జున్ రావు, నాగేశ్వరరావు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**విద్యావిభాగం ఖమ్మం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**
మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలను శనివారం ఖమ్మంలోని త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించామని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ.. సామాన్య రైతు కుటుంబానికి చెందిన అబ్దుల్ కలాం క్రమశిక్షణ, పట్టుదల, జ్ఞాన జిజ్ఞాసతో ఇంజనీర్‌గా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా జాతికి తన సేవలందించారని, విద్యార్థులు ఆయన మార్గంలో పయనించి ఉత్తమంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి-కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, అకాడమిక్ ఇంచార్జ్ ముస్తఫా, ఐఐటి అకాడమిక్ ఇంచార్జ్ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సభ్యునిగా శీలం ప్రతాపరెడ్డి నియామకం



**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం :**
మధిర నియోజవర్గం నుండి తెలంగాణ ప్రదేశ్ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామ నివాసి శీలం ప్రతాపరెడ్డి నియమింపబడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఐడెంటిటీ కార్డు తీసుకొని అనంతరం మాట్లాడుతూ.. ఈ పదవి ఇప్పించిన సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బందారు నరసింహారావు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలం .. మా పొట్ట కొట్టకండి

**-మా భూములు మాకు ఇప్పించండి**

**-తహసిల్దార్ కార్యాలయంలో బాధితుల వినతిపత్రం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఎన్నో సంవత్సరాలుగా తాతలు, తండ్రుల కాలం నుండి 5 నుండి 10 సెంట్లు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ఆ భూమే జీవనాధారంగా బతుకుతున్న నిరుపేదలమైన మా పొట్ట కొట్టవద్దని ములకపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలు శనివారం దుమ్ముగూడెం తహసిల్దార్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామపంచాయతీ వద్ద దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఒక్కన సర్వే నెంబర్ 163,164,165 గల భూమిలో ఇటీవల దుమ్ముగూడెం రెవెన్యూ అదికారులు ప్రభుత్వ స్థలం అని జెండాలను పాతారు. ఈ సందర్భంగా ఆ భూమిలో గత 200ల సంవత్సరాలుగా సీఎస్‌ఐ డోర్నకల్ అధ్యక్ష మండలం దుమ్ముగూడెం రెవెన్యూ ములకపాడు గ్రామపంచాయతీలో ఆ సంఘ సభ్యులు నిరుపేద కుటుంబాలకు చెందిన కొన్ని కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాయని, కొంత భూమిలో సంఘ సభ్యుల కుటుంబాలలో మృతిచెందిన వారికి సమాధులుగా చేసుకుని ఉపయోగించుకుంటున్నామని, ఆ భూమి కొన్ని వందల సంవత్సరాల క్రితం ఆనాటి క్రైస్తవ మిషనరీలు ఆ సర్వే నెంబర్ గల భూమిలో దళితులైన కొన్ని కుటుంబాలకు సీఎంఎస్/ సీఎస్ఐకి ఇచ్చారని, ఆ నాటి నుండి నేటి వరకు సాగుచేసుకుంటూ అదే జీవనాధారంగా బ్రతుకుతున్నామని ఆ భూమిని ప్రభుత్వం తీసుకోకుండా సాగుచేసుకుంటున్న నిరుపేదలకు ఇవ్వాలని దళిత కుటుంబాలు దుమ్ముగూడెం తహసిల్దార్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మొత్తం 8 ఎకరాల 70 సెంట్లు విస్తీర్ణం గల ఆ భూమిలో చాలా నిరుపేదల కుటుంబాలు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని రెవెన్యూ అధికారులు పాతిన జెండాలను తొలగించి నిరుపేదలమైన మాకు ఆ భూమిని అప్పగించి మాకు జీవనాధారం కల్పించాలని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో వారు అర్జించారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో కెయిన్‌పేట సీఎస్ఐ సంఘం ప్రతినిధి సి.హెచ్.సుభాకర్, గరటాకు రమేష్, దొడ్డ రాజేశ్వరరావు, జి.కిషోర్‌బాబు, డి. విజయరావు, ఎం.వంశీ, బి.హరీష్, కే.దేవానందం తదితరులు ఉన్నారు.

## గిరిజన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ గిరిజన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ ట్రెనింగ్ స్కూల్లో 2022-24(02) రెం డు సంవత్సరముల మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ట్రైనింగ్ కోర్స్ కొరకు మొద టి సంవత్సరంలో ప్రవేశం నిమిత్తం ఇంటర్మీడియట్ ఏ గ్రూపు వారైనా 17 సంవత్సరముల నుండి 35 సంవత్సరాల వయసు గల అవివాహిత, వితంతు, విడాకులు పొందిన



గిరిజన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ అప్లికేషన్ కొరకు ఆన్లైన్ వెబ్సైట్ నుండి ఈనెల 13 నుండి 31వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల డౌన్లోడ్ చేసికొ నుటకు రూ.200 కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, టీఎస్ హైదరాబాద్ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ తీసుకొనవలెనని దీనితో పాటు సర్టిఫికెట్లు జతచేసి ప్రిన్సిపాల్ గిరిజన ఎంపీ హెచ్‌డబ్ల్యూ ట్రైనింగ్ స్కూల్ భద్రాచలం కార్యాలయమునకు ఈనెల 31 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని ఆయన తెలుపుతూ మరిన్ని వివరముల కొరకు ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 8919393686కు సంప్రదించాలని ఆయన అన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు



*అశ్వాపురం,అక్టోబర్15,ప్రభాతవార్త.*

ఉపాధ్యాయులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం అమలు పర్యవేక్షణలో శుక్రవారం మొండికుంట, తుమ్మలచెరువు, కుర్వాపల్లి కొత్తూరు, గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. తుమ్మలచెరువు పాఠశాల ఉపాధ్యాయులు తమ విధులపట్ల నిర్లక్ష్యం మహిస్తూ, విద్యార్థుల కనీస సామర్థ్యాల సాధనలో అలసత్వం మహించడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, జూన్‌నెల నుండి విధులకు సంబంధించి వర్క్‌డన్ రిపోర్టులను సమర్పించిన తర్వాతే ఈ నెల జీతభత్యాల బిల్లులను చేయాలని మండల విద్యాశాఖాధికారిని ఆదేశించారు. కుర్వాపల్లి కొత్తూరు పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలపట్ల చూపిన శ్రద్ధను, పిల్లల ప్రతిభా పాటవాలను స్వయంగా పరిశీలించి వారిని అభినందించారు. మొండికుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరింత మెరుగ్గా పనిచేసి విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. మధ్యాహ్నభోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గొల్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, వారిక మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్శనలో జిల్లా అకడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజ శేఖర్, సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ సైదులు, అశ్వాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



*పినపాక ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన ఇర్ప సమ్మయ్య(80) గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్, ఎంపీపీ గుమ్మడి గాంధీ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం, రూ.5వేలు నగదును అందజేసారు. సొసైటీ వైస్ చైర్మన్ బత్తుల వెంకట్ రెడ్డి, నాయకులు ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఇర్ప సాంబ, రామకృష్ణ, కిరణ్, సురేందర్, కొటి సాంబయ్య, కృష్ణ, మోహన్ రావు, జిమిడి సుమన్, జాడి రాంబాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దశలవారిగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డులో పర్యటించి టీచర్స్ కాలనీలో వరద కాలువ సమస్యను పరిశీలించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పిల్లల పార్కును సందర్శించి సిబ్బందిని పలు వివరాలను అడిగి తెలుసుకొని సూచనలిచ్చారు. చైర్మన్ వెంట టీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, డిఈ ఉపేందర్, తదితరులు ఉన్నారు.

## టీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక



*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్15:*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో శనివారం బూర్గపాడు మండలంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య చిన్నలక్ష్మన్, గుండాల మండలానికి చెందిన 20 కుటుంబాల వారు టీఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, గుండాల, మణుగూరు మండలాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పోడుభూముల సర్వే



*కరకగూడెం,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటున్న అర్హులకు పట్టాలు చేయాలని, సర్వే నిర్వహిస్తున్న సంగతి తెలిసిదే. కరకగూడెం మండలంలో కరకగూడెం పంచాయతీలో పోడు భూములు సర్వేలో శనివారం స్థానిక సర్పంచ్ ఊకే రామనాథం పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సర్వేను పారదర్శకంగా నిర్వహించి, అర్హులకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శైలజ, కార్యదర్శి శామ్ సుందర్‌రెడ్డి అటవీ శాఖ అధికారి రాంబాబు, ఎఫ్ఆర్సి కమిటి సభ్యులు నాలి రామకృష్ణ, పాయం రామకృష్ట పంచాతి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కందుల అంతిమ యాత్రలో పాల్గొన్న రేగా



*అశ్వాపురం,అక్టోబర్15,ప్రభాతవార్త.*

బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కందుల కృష్ణార్జునరావు తండ్రి సత్యనారాయణ(90)అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందగా, శనివారం ఉదయ ం శాసనసభ్యులు రేగా కాంతారావు వ పార్థివ దేహాన్ని సందర్శించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరచి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. కందులకు సంతాపం తెలిపినవారిలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీలు తుళ్ళూరి గంగాభవాని, కొర్సా ముత్తయ్య, తాటి పూజిత, సర్పంచులు బానోత్ శారద, సున్నం రాంబాబు, పాయం భద్రయ్య, మర్రి మల్లారెడ్డి, జిల్లా మండలపరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్, ఎస్‌కే ఖదీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, పార్టీ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, గజ్జెల లక్ష్మారెడ్డి, మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్, గద్దల నరామకృష్ణ, కార్యకర్తలు వున్నారు.

## వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

*తొర్రూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*

కరోనా మహమ్మారి కారణంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి చేతులు కడుక్కునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని తాము కాపాడు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.




## కళాకారుడికి ఘన సన్మానం



*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్15:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా గత 20 సంవత్సరాలుగా మణుగూరు ఏరియాలో సింగరేణి కళాకారులు నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాలకు కాస్ట్యూమ్స్, మేకప్‌మెన్, పద్యగాయకుడిగా, డోలక్, కంజర్ భిన్న ప్రతిభ పాఠవాలు కలిగిన పాల్వంచకు చెందిన చింతలచెరువు గోవర్ధన్‌ను శనివారం ఏరియా కళాకారులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, జెవి రమణ, అవినాష్, ఎస్డీ నాసర్‌పాషా, పవన్‌కుమార్, రాజ్‌కుమార్, రాము, మహివికేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్, రవి, దేవవరం, నరేష్, కనకలక్ష్మి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు వర్కర్లకు వేతనాలు చెల్లించాలి



*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్15:*

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం ఎ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్టు వర్కర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఆసుపత్రిలో సుమారు 42 మంది కాంట్రాక్టు వర్కర్లు విధులు నిర్వహిస్తున్నారని వీరికి 8 నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు వెంటనే స్పందించి వేతనాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎండి గౌస్, జి.సంధ్యారాణి, మంగ, విజయలక్ష్మి, ప్రమీలరాణి, రమణ, రాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



*మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్15:*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మణుగూరు ఏరియా ఫైలట్ కాలనీకి చెందిన వి.రఘుబాబుకు మంజూరైన రూ.45 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, తళ్లపల్లి యాదగిరిగౌడ్, సృజన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు పెండింగ్ చలానాలు చెల్లించాలి

*అశ్వాపురం,అక్టోబర్15,ప్రభాతవార్త.*

మండలంలోని వాహనదారులు తమ వాహనాలపైవున్న పెండింగ్ చలానాలను చెల్లించాలని సీఐ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని, వాహనం ఆర్‌సి, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, లేనియెడల చట్టప్రకారం వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు.

## పరిశోధన ఫలితాలు సగటు మానవుని ప్రగతికి ఉపయోగపడాలి




<u>*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*</u>
మాన్ ఆఫ్ ఇండియాగా రామేశ్వరం నుండి రాజబాటలో రాష్ట్రపతిగా ఎదిగిన మహనీయుడు అబ్దుల్ కలాం అని మనం చేసే పరిశోధన ఫలితాలు సగటు మానవుని ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని మానుకోట డీఎస్పీ సదయ్యా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా॥ పరికిపండ్ల అశోక్, పట్టణ సిఐ ఐ. సతీష్, బయ్యారం సిఐ బాలాజీ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పసిగట్టాలి



<u>*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*</u>
సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగాసైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బాలకృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌లో జిల్లా షీటీం బృందం గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షీటీం బృందం సైబర్ నేరాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, అలాగే షీటీం కళాబృందం కూడా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ప్రజలు సైబర్ నేరాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ఏదైనా నేరం జరిగితే వెంటనే జాతీయ సైబర్ హెల్ ్ప నెం.1930కి ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సైలు రాజేశ్వరి, ఆనంద్, పోలీస్ సిబ్బంది అరుణ, పార్వతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ విద్యను వ్యతిరేకించాలి



<u>*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*</u>
సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో పాలకులు విద్యను ప్రైవేటీకరణ చేయడం కోసం కుటిల ప్రయత్నం చేస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాలలో నవంబర్ 4, 5, 6 తేదిలలో వరంగల్‌లో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ, పిడిఎస్‌యు నాయకులు బోనగిరి మధు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, నాయకులు నాగరాజు, విజయ్, సుస్మిత, అంజలి, దిలీప్, కుష్మంత్, శివాజి, పాల్గొన్నారు.

## ఎంవీటీసీలో వార్షిక రక్షణ పక్షోత్సవాలు



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఎంవీటీసీలో వార్షిక రక్షణ పక్షోత్సవాలను శనివారం కన్వీనర్ జీఎం కార్పోరేట్ ఎన్.సుధాకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత మోడల్ రూమ్, లైబ్రరీ, యోగా రూమ్, గ్యాస్ రూమ్, అండర్ గ్రౌండ్ గ్యాలరీస్, తరగతి గదులు, రికార్డ్స్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హెచ్ఆర్డీ ఎం.ఆర్.జి.కె.మూర్తి, డీవైజీఎం (ఇఅండ్ఎం) జె.నాగరాజు, ఏరియా సేఫ్టీ అధికారి పి.శ్రీనివాసు, ఎంవీటీసీ మేనేజర్ కె.విజయ్‌భాస్కర్, నందిగామ శ్రీనివాస్, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభ ప్రతినిధిగా కె.సారయ్య



<u>*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*</u>
సిపిఐ 24వ జాతీయ మహాభలు విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్న క్రమంలో జాతీయ మహాసభలో ప్రతినిధిగా ఇల్లెందుకు చెందిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య పాల్గొన్నారు. ఈ నెల 14 నుంచి 18 వరకు ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ నందు ప్రారంభమైన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఐదుగురిని మహా సభలో ప్రతినిధులుగా ఎంపికయ్యారు. ఈ మహాసభకు హాజరైన కేరళ ప్రభుత్వ వ్యవసాయ శాఖమాత్యులు పి.ప్రసాద్‌తో సారయ్య దేశ రాజకీయాలపై, దేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు సారయ్య తెలిపారు. దేశంలో మోదీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఎటువంటి ఆందోళనలు చేపట్టాలి అనే విషయాలపై సుధీర్ఘంగా చర్చించినట్లు పేర్కొన్నారు. మొదటి రోజు మహాసభలో విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు మాట్లాడారని పేర్కొన్నారు.

## మేధాపట్కార్‌ను కలిసిన ఏఐకేఎంఎస్ ప్రతినిధులు

<u>*ఇల్లెందురూరల్,ప్రభాతవార్త:*</u>




ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకోని వచ్చిన 2022 ఆదివాసీ,గిరిజన ప్రజా వ్యతిరేఖ ఆడవి చట్టాలను రద్దు చేయాలని హైద్రాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా సమావేశంలో పాల్గొన్న నర్మదా బచావో ఉద్యమకారులైన మేథాపట్కార్‌ను ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంట్రావు,ఆవునూరి మధులు కలిసి అమె విన్నవించారు.ఈ చట్టాల మూలన ఆదివాసీ,గిరిజన రైతుల జీవనం చిన్నభిన్నమైతుందని,ఆడవిలో నిక్షిప్తిమైన విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకు ఈ చట్టాన్ని తీసుకోని వచ్చిందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసేందకు సహకరించాలని అమెన కోరారు.అమెను కలిసిన వారిలో పీడీఓడబ్ల్యు ఝాన్సీ,మండల వెంకన్న,గుండాల ఎంపీపీ ముక్తి సత్యం,పీడీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి మహేస్ తదితరులు ఉన్నారు.





## మాజీ రాష్ట్రపతి కలాంకు ఘన నివాళి



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>
భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న ఎ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగాఆయనకు నివాళులర్పించారు. ఇల్లెందు పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతుబంధు నాయకులు పులిగండ్ల మాధవరావు, వంగా సునీల్, శ్రీకాంత్, ఎండి నజీమ్, మునిగంటి శివ, గ్రంథపాలకురాలు రుక్మిణి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>
సింగరేణి ఇల్లెందు ఏరియాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. దీనితో ఇల్లెందులోని జేకే-5 ఓసీ, టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు, మట్టి తీసే పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం కురిసింది. క్వారీలోకి వర్షపు నీరు చేరుతుండటంతో పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. మధ్యాహ్నం నుంచి ఎండ రావడంతో పనులు కొనసాగుతుండగా, వరద నీటిని భారీ యంత్రాలతో తొలగించే పనిల్లో నిమగ్నమయ్యారు.

## సోలార్ పవర్ ప్లాంట్‌లో రక్షణ పక్షోత్సవాలు



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>
సింగరేణి ఇల్లెందు ఏరియాలో నిర్వహిస్తున్న వార్షిక రక్షణ పక్షోత్స వాలలో భాగంగా శనివారం సోలార్ పవర్ ప్లాంట్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఎస్.నాగేశ్వరరావు, జీఎం (వర్క్‌షాప్స్) అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత సోలార్ ప్యానెల్‌స, కేబుల్స్, ఇన్వేర్టరూమ్స్, ఎస్ఎంబీఎస్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఉద్యోగులందరూ రక్షణ సూత్రాలను పాటిస్తూ అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, పాయనల్ క్లీన్‌గా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా గ్రాస్ కటింగ్, మాడ్యులర్ క్లీనింగ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇతర కమిటీ సభ్యులు ఎస్ఈలు ఎం.కేశవరావు, ఎం.ఉమాకాంత్, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకరరావు, డీజీఎం వర్క్ షాప్ ఎం.నరసింహారావు, సోలార్ పవర్ ప్లాంట్ ఇంజనీర్ వీరునాయక్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి సేవలను సద్వినియోగం చేసుకోండి

**సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**





*దమ్మపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:* ఆర్‌టిసి అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామ పంచాయతీలో ఆర్‌టిసి సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌టిసి బస్సులలో ప్రయాణం సురక్షితం, శుభప్రదం, సుఖమయం అని అందుకే ప్రజలు ఆర్‌టిసిని ఆదరించాలని కోరారు. ప్రజలకు ఆర్‌టిసి అనేక రాయతీలు కల్పిస్తూ వారి వారి గమ్యస్థానాలకు సుఖవంతంగా చేరుస్తుందని అన్నారు. దివ్యాంగులకు ప్రయాణ చార్జీలో 50శాతం రాయతీతో బస్‌పాస్‌లు, 1వ తరగతి నుండి 7వ తరగతి వరకూ బాలురకు, 1వ తరగతి నుండి 10వ తరగతి వరకూ బాలికలకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా జర్నలిస్టులకు, డయాలసిస్ పేషెంట్‌లకు, స్వతంత్ర్య సమరయోధులకు ఉచిత పాస్‌లు అందిస్తున్నామని ఆమె వివరించారు. కావున ఆర్‌టిసి బస్‌లను ఆదరించాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్రి కుటుంబరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి

*సత్తుపల్లి, అక్టోబర్ 15,ప్రభాతవార్త:* భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 97వ జయంతి వేడుకలను సత్తుపల్లిలో శనివారం పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా దేశంలో నిస్వార్థంగా సేవలందించి మహోన్నతమైన వ్యక్తిగా పేరు పొందారని, ఆయన సేవలు మరువరానివని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎన్. వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పలువురు హాజరైనారు. అదే విధంగా



పట్టణంలోని బండి శోభనాచలం ప్రభుత్వ ఉన్నత పాటశాలలో ఏర్పాటు చేసిన పదోతరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వెంకటేశ్వర్లు, పాఠశాల ( పధానోపాధ్యాయులు



యాకోబ్, కెమిస్ట్రీ లెక్చరర్ యాకూబ్, పూర్వ విద్యార్థులు బండారు ఉమా, పోతం గిరిధర్, జి. వాసు, సీహెచ్. కోటి, కాలం ప్రసాద్, ఎస్‌కె. మస్తాన్, ఎంఏ రఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాల వినియోగంలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**-మానవ అక్రమ రవాణా నిరోధానికి చర్యలు -కౌమరదశలో ఆడపిల్లలు ప్రలోభాలకు లొంగవద్దు**

**-అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా మసులుకోవాలి -చైల్డ్ లైన్ జిల్లా సమన్వయ కమిటీ**





*ఖమ్మం రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:* అంతర్జాల వినియోగంలోఅప్రమత్తంగా వ్యవహరించాలని చైల్డ్ లైన్ జిల్లా సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ కొప్పవరపు శ్రీనివాస్, రూరల్ సిడిపివో సరస్వతి సూచించారు. ఖమ్మం రూరల్ పరిధిలోని సత్యనారాయణపురంలో సైబర్ జాగ్రత్తలపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. హాజరైన వక్తలు మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోవాలని, బాలికలు, మహిళలు చరవాణి, కంప్యూటర్ వంటి అంతర్జాలాలను వినియోగించేటప్పుడు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.ప్రస్తుత పరిస్థితులలో చరవాణి వినియోగం అత్యంత అవసరంగా మారిందని, దీనిని ఎంత వరకు తగ్గించుకుంటే అంత మంచిదని, తద్వారా ఆపార నష్టం వాటిల్లి జీవితాలు చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆడ పిల్లలు కౌమరదశలో ప్రలోభాలకు లొంగకుండా తాత్కాలిక సంతోషాలకు ఆకర్షితులు కావద్దని, చదువులో రాణించి జీవితంలో నిలదొక్కుకోవాలన్నారు. కిషోర బాలికలు పౌష్టికాహారం వినియోగం, రక్త హీనత భారిన పడకుండా ఆరోగ్య అవగాహన జాగ్రత్తలు పాటించాలని కోరారు.పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమాల అవగాహనపై ప్రతి నెల ప్రజలను చైతన్యపరుస్తున్నామని ఏహెచ్‌టియు బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ వివరించారు. ప్రధానంగా బాలికలు వాట్సాప్, పేస్‌బుక్ తప్పనిపరిస్థితులలో మాత్రమే వినియోగించాలి తప్ప తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం అందించవద్దని నేర సంబంధిత సమాచారాన్ని డయల్ 100 ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. బాలబాలికల సమస్యల పరిష్కారంలో చైల్డ్ లైన్ 1098 నిరంతరం పని చేస్తుందని సమన్వయకర్త కె. శ్రీనివాస్ తెలిపారు. బాలలు కరోనా తరు వాత రకరకాల రుగ్మ తలతో సతమత మవుతూ మానసిక క్షోభ అనుభ విస్తున్నారని చెప్పారు. సైకో సోషల్ సపోర్టు ద్వారా మొబైల్ డీఅడిక్షన్ ఆన్‌లైన్ గేమ్‌ల నుండి రక్షించడానికి కృషి చేస్తున్నామని, తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల మానసిక స్థితిని అర్థం చేసుకొని వారితో సన్నిహితంగా ఉంటూ సహాయపడాలని హితవు పలికారు. ఈ సందర్భంగా సైబర్ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాల వినియోగంపై రిసోర్స్ పర్సన్ మంకీనాయుడు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, స్టేటస్‌లు పెట్టవద్దని, షాపింగ్ మాల్స్, రహస్య కెమెరాలు గుర్తించడం ద్వారా అపరిచిత వ్యక్తులతో పాటు సమాచారం ఇవ్వటం, ఫోటో మార్ఫింగ్ తదితర వాస్తవిక సంఘటలను వీడియో రూపంలో పాల్గొన్నవా రందరికి వివరించారు. ఈ అవగాహన సదస్సు లో కె. శ్రీనివాస్, వెంకి, భాస్కర్, వెంకినాయుడు, అనూష, నరసింహారావు, మౌనిక, హసియా బేగం పాల్గొన్నారు.




## అటవీహక్కుల చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:* ఏజెన్సీ వాసులకు అండగా ఉంటే అటవీ హక్కుల చట్టాన్ని ఎటువంటి అవకతవకలకు తావులేకుండా చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని కావిడగుండ్ల గ్రామంలో బాడిస లక్ష్మణరావు అధ్యక్షతన పోడు సాగుదారులతో జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాపంథా మండల కార్యదర్శి కంగాల కల్లయ్య, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వాసం బుచ్చిరాజులు మాట్లాడుతూ పోడు భూముల సర్వేకు వచ్చిన అధికారులు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పోడు భూముల సర్వే నిర్వహించాలని కోరారు. ఇదే క్రమంలో అటవీహక్కుల చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి పోడుసాగుదారులకు న్యాయం చేయాలన్నారు. పోడు సర్వే నిర్వహించినట్లుగా రైతులకు ఆధారాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల భూలక్ష్మి, తెల్లం సమత, మడివి నాగేశ్వరావు, జోడె కృష్ణ, సరియం లక్ష్మణరావు, తెల్లం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 15,, ప్రభాతవార్త :*



టీఆర్ఎస్ జిల్లా నాయకులు బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం తన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సుబ్లేడ్‌గ్రామంలో నరేష్‌రెడ్డి నివాసంలో తన అభిమానులు భారీగా ఏర్పాట్లు చేసి స్వయంగా నరేష్‌రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఆయనను పూలమాలతో శాలువాతో సత్కరించి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు మంచి రాజకీయ భవిష్యత్ కలగాలని కోరుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేపొంగు సంజీవులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు వారా వెంకటేశ్వరరావు, సుమన్‌రెడ్డి, సయ్యద్ ఫియాజ్, గ్రామ ప్రజలు తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అటవీ హక్కుల కోసం పోరాడాలి

*తిరుమలాయపాలెం,అక్టోబర్ 15, ప్రభాతవార్త :* ఆదివాసులు గిరిజనుల అటవి హక్కుల సాధనకై పోరాడిన వ్యక్తి కొమరం భీంని ఆయన ఆదర్శంగాతీసుకొని అటవీ హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు శనివారం పేర్కొన్నారు. పిండిప్రోలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.... బ్రిటిష్ ప్రభుత్వం అడవులను అస్తగతం చేసుకోక ముందు అడవుల్లో ఆదివాసులు జీవిస్తున్నారని 1940 దశకంలో నిజాం ప్రభుత్వం అడవుల సంరక్షణకై ప్రభుత్వం ఆస్తిగా ప్రకటించిందని, ఇటువంటి పరిస్థితులలో ఆదివాసుల హక్కుల కోసం కొమర బీం పోరాటంచేశాడని, ఆయనను ఆదర్శంగా చేసుకుని పోరాడాలని ఆ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు అటవీ శాఖ జోక్యం వద్దని గ్రామ సభల ద్వారా నిజమైన పోడు సాగుదారులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కమ్మకోమటి నాగేశ్వరరావు ,బండల వెంకయ్య, పివై పుల్లయ్య, ఆరెంపుల వెంకన్న, పుగులుజ్జు వెంకటస్వామి, ఎడ్లవల్లి నవీన్, రాయండ్ల చిరంజీవి, మీగడ సత్యం,నాగటి సురేషన, కాంపాటి రామారావు, పోలెబోయిన వీరబాబు, పరికపల్లి సురేష్ పాల్గొన్నారు.

# పక్కా గృహాల కోసం గిరిజనుల నిరీక్షణ

## -ప్రమాదపుటంచులో గిరిజన కుటుంబాలు





కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15

ఈ ఏడాది గత 3 నెలలుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో శిథిలావస్తకు చేరుకున్న ఇళ్లలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు పక్కా గృహాల కోసం నిరీక్షిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఆ ఇళ్లలోనే నివసిస్తున న గిరిజన కుటుంబాల పరిస్ితి నేడు దయనీయంగా మారింది. ఒకవైపు కూలిపోతున్న పై శ్లాబు పెచ్చులు, మరోవైపు వర్షం పడితే నీటి మయంగా మారిన ఇల్లు వారి ఆర్థిక పరిస్ితిని స్పష్టంగా తెలియజేస్తుంది. ప్రజాప్రతినిధులను కలవడం, వారికి వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోని వైనానికి నిదర్శనం. .. సింగరేణి మండలం గుట్టకింద గుంపు గ్రామంలో 50కి పైగా గిరిజన కుటుంబాలు కూలీపోయే ఇళ్లల్లోనే నివసిస్తున్నారు. వర్షాకాలం తడుస్తూ, చలికాలం గజగజ వణుకుతూ ఎండాకాలం ఎండ వేడిమితో జీవనం కొనసాగిస్తున్నారు 20 ఏళ్ల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో గిరిజన కుటుంబాల ఇళ్లు పూర్తిగా కాలిపోయిన క్రమంలో అప్పటి ప్రభుత్వాలు మంజూరు చేసిన ఇళ్లు నాణ్యత లోపించిన కారణంగా నేడు ఇనపరాడ్లు తేలి కూలిపోయే పరిస్ితి నెలకొంది. ఇంటి పైకప్పులు వ ం గి పోవడం, ఇనుపరాడు ్ల తేలడంతో పడుతున్న ఇబ్బందులను బాదితురాలు ఈసం రామకోటమ్మ వివరిస్తూ తమ కుటుంబంలో ఏడుగురు సభ్యులు ఉన్నామని వర్షాకాలం వస్తే వరదనీటితో ఇళ్లు నిండిపోతుందని అన్నారు తమ ఇంటిలో వంటగది, ఇతర గదులకు కూడా ఇనపరాడ్లు వంగిపోయాయన్నారు ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మరో బాధితురాలు ఈసం వెంకటలక్ష్మీ మాట్లాడుతూ ఇంట్లో ఉండలేని పరిస్తితి ఉన్న క్రమంలో రేకులు వేసుకుని చుట్టూ తడికలు కట్టి కాలం వెళ్లబుచ్చుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి గ్రామ సర్పంచ్ ఎట్టి రజిని రామారావు మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నా ఎవరూ తమ బాధలు పట్టించుకోవడం లేదని ఆకారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15వేదన వ్యక్తం చేసారు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా మాపై కరుణ చూపలేదని వాపోయారు. నేడు రాష్ట్రప్రభుత్వం సొంత ఇంటికి రూ. 3 లక్షలతో మంజూరి చేస్తామని తెలిపిన క్రమంలో వైరా ఎంఎల్ఏ రాములునాయక్ తమ కుటుంబాల పరిస్తితి అర్ధం చేసుకుని ఇళ్లు మంజూరి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిడిఎ వంటి సంస్తలు గిరిజన అభ్యున్నతికోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలుపుతున్నారేగాని మండల కేంద్రమైన కారేపల్లికి ఆరు కిలోమీటర్ల దూరంలో గల ఈ ఆదివాసి గ్రామాన్ని గిరిజనుల సి ితిగతులు గుర్తించుకపోవడం గమనార్హం. ఇక ఈ గ్రామంలో అంతర రహదారుల పరిస ితి అద్వాన్నంగా ఉంది. కేవలం మట్టి రహదారులతోనే గిరిజన కాలనీలు ఉన్నాయి. ఇటీవల ఎస్సి,ఎస్టి సబ్ప్లాన్ నిధుల కింద రోడ్లు మంజూరి అయ్యాయని తెలిసినా పేర్లు మార్పుతో ఇంత వరకు రోడ్లను వేయకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఎన్నికలు వచ్చేలోపైనా గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణంతోపాటు అంతర రహదారులకు సిసిలు ఏర్పాటుచేస్తారని వేయి కళ్లతో ఎదురుచూసు ్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్

## -పట్టించుకోని విద్యుత్ శాఖ

కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15

విద్యుత్ బిల్లుల వసూళ్లు ఇతర పనులపై దృష్టిసారించే విద్యుత శాఖ్ మాత్రం విద్యుత్ సరఫరా చేసే ప్రదాన లైన్లలో స్తంభాలు విరిగినా కరెంటు తీగలు వేలాడుతన్నా పట్టించుకోకపోవడానికి నిదర్శనంగా విరిగిన స్తంబాన్ని పరిశీలిస్తే అర్దం అవుతుంది. సింగరేణి మండలం గుంపెళ్లగూడెం,మాదారం వెళ్లే బిటి రహదారి ప్రదాన మార్గంలో రహదారికి ఇరువైపులా వ్యవసాయ పనులకు సరఫరా చేసేందుకు విద్యుత్ లైను వేసారు. విద్యుత్ స్తంబం పై బాగం విరిగి విద్యుత్ సరఫరా జరుగుతున్నా విద్యుత్శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ప్రమాదాలు జరిగినపుడే విద్యుత్ శాఖ్ అధికారులు పనిచేస్తారా అనేది స్పష్టం అవుతుంది. ప్రతినిత్యం ఈ రహదారి మార్గంలో వందలాది వాహనాలు తిరగటంతోపాటు సమీప గ్రామాల్లోని రైతులు వ్యవసాయ పనులుచేస్తుంటారు. ఇదే పరిస్తితి ఈ ప్రాంతాల్లోని అనేక విద్యుత్ లైన్లను పరిశీలిస్తే విద్యుత తీగలు కిందకు వేలాడుతూ దర్శనమిస్తాయి. 40 ఏళ్ల క్రితం వరిపొలాల్లో



వేసిన విద్యుత స్తంబాలు ప్రక్కకు ఒరిగి పోతున్నా విద్యుత్ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం ఏర్పాటుచేయడంతోపాటు విద్యుత్ సరఫరా చేసే ప్రధాన సెంటర్పై దృష్టి సారిస్తే ముందస్తు ప్రమాదాలను నివారించగలుగుతారు.

# తాటిపూడిలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

వైరారూరల్,అక్టోబర్15,ప్రభాతవార్త:

వైరా మండలం తాటిపూడిలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా ప్రాధమిక పాఠశాల నందు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సమావేశం నందు విద్యార్ధుల స్థితిగతులు, పాఠశాల అభివృద్ధికై తీసుకోవాల్సి న చర్యలు, పాఠశాలలో ఎదురవుతున్న వివిధ సమస్యలు చర్చించారు. అనంతరం ఎస్విబికె మండల వైద్యాధికారి, వారి సిబ్బందితో కలిసి చేతులు శుభ్రం చేసుకునే విధానాన్ని అదేవిధంగా ఎప్పుడెప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలి, ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలి, సీజనల్ వ్యాధుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు వహించాలి, చర్మ సంబంధిత వ్యాధులకి ఎవరికి సంప్రదించాలి తదితర విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామచంద్రయ్య, పెనుగొండ ఉపేంద్రరావు,



తల్లిదండ్రులు, విద్యార్ధిని, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***గన్నవరంలో...***

గన్నవరం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. క్లిష్ట సమయంలో సబ్బుతో చేతులు కడుక్కోవడానికి ప్రోత్సహించడానికి వ్యాధులు నివారణకు సబ్బుతో చేతులు కడుక్కోవడం గురించి అవగాహన పెంచడమే ఈ రోజు లక్ష్యం



అని అన్నారు.ప్రతి సంవత్సరం అక్టోబర్15న హ్యాండ్ వాష్ డేని జరుపుకుంటారని అన్నారు. సమాజంలోని అందరిలో పరిశుభ్రంతను పెంచాలని, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగశ్రీ, ఆరోగ్య సిబ్బంది విజయనిర్మల, కృష్ణవేణి, ఉపాధ్యాయులు యోహాన్, భవాని, నాగమోహిని, సూర్యనారాయణ, రామకృష్ణస్వామి, నర్సి ంహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వైరా, అక్టోబర్15,ప్రభాతవార్త:** నేడు వైరా టౌన్ ఫీడర్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్శాఖ ఏఈ ఎస్ఎస్.కుమార్ పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లి, బోడేపూడి కాలనీ, మధిర రోడ్డు, లీలాసుందరయ్యనగర్, రాజశేఖర్ నగర్, ఇందిరమ్మ కాలనీ, మధు స్కూల్, వాసవి థియేటర్ రోడ్డు, పాతండ, సత్రం బజార్ ఏరియాల్లో విద్యుత్ అంతరాయం కలుగునని, కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.




## మునుగోడులో సింగరేణి నేతల ప్రచారం



కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 15

సింగరేణి మండలానికి చెందిన తెరాస నేతలు మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారానికి తరలి వెళ్లారు. శనివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆదేశాల మేరకు తెరాస జిల్లా అధ్యక్షులు కొంపల్లి ఎంపిటిసి పరిధి ఇంచార్జి తాతా మదు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుపులేటి మోహనరావు, ముత్యాల వెంకట అప్పారావు, కారేపల్లి తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఎంపిటిసి ఉమాశంకర్, సర్పంచ్ బానోతు కుమార్, ఎడ్ల రామలింగయ్య, చింతల శ్రీను పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



వైరా,అక్టోబర్15,ప్రభాతవార్త:

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను లయన్స్క్లబ్ ఘనంగా నిర్వహించింది. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్లబ్ జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఒక విజ్ఞాన గని అని, ఆయన ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన విజ్ఞానాన్ని వ్యక్తిగతానికి కాకుండా దేశానికి అంకితం చేసిన మహానుభావుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మిట్టపల్లి సత్యంబాబు, జిల్లా నాయకులు చింతనిప్పు వెంకటయ్య, గజ్జల కృష్ణమూర్తి, కొణతాలపల్లి వెంకటసుబ్బారావు, నంబూరి రామారావు, ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి, అబ్బూరి రమేష్, నాళ్ళ నాగేశ్వరరావు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## పులిగొండ నర్సింహుని సన్నిధిలో కోలాట ప్రదర్శన




వైరారూరల్,అక్టోబర్15,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి గ్రామ పొలిమేర్లలోని పురాతన స్వయంభూ నర్సి ంహ క్షేత్రం పులిగుట్టను తల్లాడకు చెందిన భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పులిగుట్టపై ప్రశాంత వాతావరణంలో మహిళా భక్తులు కోలాట ప్రదర్శన చేసి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు గట్టు రవికుమారాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ చౌదరి నగర్ బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళాలి

## సండ్ర వెంకట వీరయ్య

*కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయతీలో శనివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ బిఆర్ఎస్‌గా అవతరించిన నేపథ్యంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ముఖ్యంగా మేజర్ గ్రామపంచాయితీలో 18వ వార్డులో పార్టీని పటిష్ఠం చేసి, ప్రతి పార్టీ కార్యక్రమం, సంక్షేమ పథకాల వివరాలు క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలిసేలా వార్డు నాయకులు, పట్టణ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా చురుకుగా



వ్యవహరించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై బిజేపి, ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని అన్నారు. గ్రామపంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది వారి సమస్యలపై మరియు స్వంత స్థలాల్లో డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇప్పించాలని ఎమ్మెల్యే సండ్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, కనగాల వెంకట్రావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ మండల కోఆప్షన్‌లు ఎండి. ఇస్మాయిల్, కమ్లి, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, మాజీ జట్పీటీసీలు మేకల కృష్ణ, జర్పుల లీలావతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, నాయకులు, నీలాద్రి డైరెక్టర్ బానోతు బాలు, బైర్ల కాంతారావు, రాచమళ్ళ నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, అజ్మీరా జమలయ్య, యాసా శ్రీకాంత్, ఖమ్మంపాటి రమేష్, ఎనుముల రాంబాబు, రామవరపు ప్రసాద్, వల్లభనేని రవి, కొర్రా నరసింహారావు, వైకంటి హరిబాబు, పాలడుగు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# లింగపాలెం, వేంసూరు మధ్య ఎగ్జిట్ ఏర్పాటు చేయండి

## మాజీ మంత్రి తుమ్మలను కలిసిన అఖిలపక్షం నాయకులు

*సత్తుపల్లి, అక్టోబర్ 15,ప్రభాతవార్త:*

ఖమ్మం నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ రహదారికి వేంసూరు, లింగపాలెం మధ్య ఎగ్జిట్ అవకాశం కల్పించాలని వేంసూరు మండలానికి చెందిన అఖిలపక్షం నాయకులు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. భారత ప్రభుత్వంచే నిర్మించతలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులకు ఎంతో విలువైనటువంటి సారవంతమైన భూములు అతి తక్కువ రేట్లకు తాము



ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని, నాయకులు తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సత్తుపల్లి మండలం పాకలగూడెంలోని తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో వేంసూరు మండలానికి చెందిన అఖిలపక్ష పార్టీ నాయకులైన ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మండల రైతు బంధు అధ్యక్షులు వెల్ది జగన్మోహన్‌రావు, వేంసూరు సర్పంచ్ ఎండి. పైజుద్దీన్, మాజీ ఎంపీపీ రాచూరి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, సీపీఎం నాయకుడు కొత్తా సత్యనారాయణ, చంద్రశేఖర్ మరియు మేడ రమేష్‌బాబులతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, అఖిలపక్షం పార్టీకి చెందిన నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ పై రెండు గ్రామాల మధ్య నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణం ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఎగ్జిట్ ను ఏర్పాటు చేసే విధంగా తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎగ్జిట్ ఏర్పాటుకు కృషి చేస్తానని వారికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

# నేడు సింగరేణి జిఎం కార్యాలయానికి భూమి పూజ

*సత్తుపల్లి, అక్టోబర్ 15,ప్రభాతవార్త:*

సత్తుపల్లి పరిధిలోని జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఎప్పటి నుంచో ఎ దురు చూస్తున్న సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎట్టకేకలకు మంజూరైంది. ఈ జీఎం కార్యాలయం సత్తుపల్లి, కిష్టారం మధ్యలో వైజంక్షన్ సమీపంలో సమంత ప్రైవేటు కంపెనీ వారు ఉన్న ఆవరణలో జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఆదివారం భూమి పూజ చేయనున్నట్లు కొత్తగూడెం సింగరేణి జీఎం జక్కం రమేష్ శనివారం పత్రికలకు తెలిపారు . నూతనంగా నిర్మిస్తున్న జనరల్ మేనేజర్ కార్యాలయానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర



వెంకట వీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌ను ఆహ్వానిస్తూ శనివారం క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. సత్తుపల్లి , కిష్టారం ఓసీలలో పని చేస్తున్న వందలాది మంది ఉద్యోగులు, కార్మికులు జనరల్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లాలంటే 60. కి. మీటర్లర దూరంలో ఉన్న కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుందని గత కొంత కాలం నుంచి అవస్థలు పడుతూ ఉండేవారు. కార్మికులు, ఉద్యోగులే కాకుండా పలువురు ప్రముఖులు జీఎంను కలవాలంటే కొత్తగూడెం వెళ్లాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో జీఎం కార్యాలయం సత్తుపల్లిలోనే మంజూరు కావడంతో సింగరేణి కార్మికకులతో పాటు ఇతర ప్రముఖులకు ఎ ప్పటి నుంచో ఎదురు చూస్తున్న కల సాకారమైంది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జీఎం పర్సనల్ సుధాకర్, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, జేవీఆర్, కిష్టారం ఓసీల పీవోలు ఎస్. వెంకటాచారి, ఎంవీ. నర్సింహారావు, సీనియర్ సెక్యూరిటీ ఇంచార్జి రమణారెడ్డిలు పాల్గొన్నారు.

# ఉత్పత్తి, ఉత్పాధకత, రవాణా పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

*సత్తుపల్లి, అక్టోబర్ 15,ప్రభాతవార్త:*

బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత, రవాణా పట్ల ఉద్యోగులు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని జనరల్ మేనేజర్ జక్కం రమేష్, సేఫ్టీ కమిటీ బృంధం కన్వీనర్ తుమ్మలపల్లి శ్రీనివాసరావులు ఉద్యోగులకు సూచించారు. 53వ రక్షణ వారోత్సవాలను సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టులో శనివారం నిర్వహించారు. జనరల్ మేనేజర్ రమేష్, సేఫ్టీ కన్వీనర్ శ్రీనివాసరావులు జేవీఆర్ ఓసీని తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఓపెన్ కాస్టు గనిలో బొగ్గు వెలికితీసే సమయంలో ఉత్పాధకత, వాహనాలలో రవాణా చేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు



తీసుకోవాలని ఉద్యోగులకు వివరించారు. ఉద్యోగులకు, కార్మికులకు పాలనాపరమైన సమస్యలనుసకాలంలో పరిష్కరించేందుకు కిష్టారం సమీపంలో నూతనంగా జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని నిర్మిస్తామని తెలిపారు. గనిలో విధులు నిర్వహించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం సంస్థ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ తనిఖీలలో సేఫ్టీ కమిటీ బృంధంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్. వెంకటాచారి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జీవి కోటిరెడ్డి, ఏజీఎం వీసం కృష్ణయ్య (ఆర్ అండ్ బి), డీజీఎం ఇ అండ్ ఎం ఎస్‌వి. మురళీధర్‌రాజు, ఎస్ఎస్ఓ ప్రసాదరావు, ఎన్విరాన్మెంట్ అడిషనల్ మేనేజర్ తిరుపతి ఫిట్ సెక్రటరీ జె. శ్రీరాంమ్మూర్తి, ఓసీ మేనేజర్ పి. నర్సింహారావు, ఓసీ పి. లక్ష్మణమూర్తి, సేఫ్టీ ఆఫీసర్ దుర్గా ప్రసాద్, జీఎం (ఇఅండ్ఎం వై సి మూర్తి ఆధ్వర్యంలో ఈపీసీజీహెచ్‌పీ మరియు ఓసీలను తనిఖీ చేయడం జరిగింది. వీరితో పాటు రఘురామ్‌రెడ్డి తనిఖీలలో పాల్గొన్నారు.




## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన సూర్యనారాయణ



*పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

చలమాల సూర్యనారాయణ 40వ వర్ధంతి సభ శనివారం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు అధ్యక్షతన జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని అయిలయ్య మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్దాంతాలకు ఆకర్షితుడైన చలమాల సూర్యనారాయణ తాను నమ్మిన సిద్దాంతం కోసం తుది వరకు పోరాడారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ సూర్యనారాయణ జ్ఞాపకార్ధం పార్టీ కార్యకర్తలు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలే అజెండాగా పనిచేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, సూర్యనారాయణ అల్లుడు పున్నారావు, మామిళ్ళ వెంకటేశ్వరరావు, కాటినేని శ్రీనివాసరావు, కొమ్మినేని సుధాకర్‌రావు, మేకతొట్టి కాంతయ్య, పొట్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చేతులు శుభ్రతతో వ్యాధులు దూరం



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 15*

మండల పరిదిలోని అన్నారుగూడెంలోని అంగన్వాడీ కేంద్రం-5లో అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా శనివారం బాలింతలకు, గర్భిణీలకు, యుక్తవయస్సు బాలికలకు చేతులు శుభ్రత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి హబీబున్నీసాబేగం మాట్లాడుతూ చేతులు పరిశుభ్రతతో పలు వ్యాధులు సోకకుండా నివారించుకోవచ్చన్నారు. కాలకృత్యాలకు వెళ్లి రాగానే ముందుగా కాళు, తరువాత సబ్బుతో చేతులు కడుక్కోవాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. అనంతరం గర్భిణీలతో, బాలింతలతో బాలికలతో చిన్నారులతో చేతులు శు భ్రం చేసుకునే విధానాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, ఆయా ముత్యాలు, గర్భిణీలు, బాలింతలు, బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 15*



తల్లాడ విద్యుత్ సబ్ స్టేసన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు తల్లాడ విద్యుత ఎఇఇ రాజేష్ తెలిపారు. దీనివల్ల సబ్ స్టేషన్‌లోని అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని చెప్పారు. తొలుత శనివారం జరగాల్సిన ఈ కార్యక్రమం వర్షం కారణంగా ఆదివారానికి వాయిదా వేసినట్లు చెప్పారు.

కుర్నవల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

తల్లాడ మండలం కుర్నవల్లి, మిట్టపల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఈ రెండు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుర్నవల్లి సెక్షన్ ఎఇ పి సుందర్‌కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి టిఎస్ఎన్‌పిడిసిఎల్, డిపార్ట్‌మెంటుకు సహకరించాలని ఆయన కోరారు.

# రాష్ట్రంలో గొర్రెల యూనిట్లకు బదులుగా నగదు బదిలీ చేయండి

## –జిఎంపిఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కాసాని ఐలయ్య డిమాండ్

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పంపిణీలో గొర్రెల యూనిట్లకు బదులుగా లబ్దిదారుల ఖాతాలకు నగదును బదిలీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన తరహాలోనే నగదు పంపిణీ చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం మొదటి విడతలో అవినీతి జరిగి మధ్య దళారీలు లబ్దిపొందారని చెప్పారు. శనివారం ఇక్కడ నందు గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) నాయకుడు యడ్ల తిరుపతిరావు అధ్యక్షతన గొర్రెల పంపిణీలో నగదు బదిలీ విషయమై జరిగిన మండల సదస్సులో కాసాని ఐలయ్య, జిల్లా అధ్యక్షుడు చింతలచెరువు



కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య మాట్లాడుతూ 18ఏళ్ళు నిండిన వారందరినీ సొసైటీలో సభ్యులుగా చేర్చి ఈ పథకం వర్తింప చేయాలని చెప్పారు. 50ఏళ్ళు పైబడిన గొర్రెల కాపరులకు అందరికి నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, గొర్రెలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్స్ రెన్స్ చేయించాలని, మేతకోసం ప్రతి సొసైటీకి 20 ఎకరాల భూమిని కేటాయించాలని ,, ఉపాధి హామీతో సంభందం లేకుండా ప్రతి గొర్రెల కాపరికి లక్ష రూపాయలతో గొర్రెల షెడ్డు నిర్మించి ఇవ్వాలని, ప్రమాదాలలో మృతి చెందిన గొర్రెల కాపరులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, యాదవ, కురుమ యువతకు రూ.50 లక్షలతో గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయాలి, ప్రతి గ్రామ సొసైటీకి కమ్యునిటీహల్ నిర్మించాలని, జిల్లాలో గొర్రెల, మేకల మార్కెట్ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసారు. అనంతరం గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం ముందు కొంత సేపు ధర్నా ఆంధోళన చేసారు. ఆతర్వాత, తహసీల్దార్ దార ప్రసాదకు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర నాయకులు మామిళ్ళ వెంకటేశ్వరరావు, మండల నాయకులు ఎడ్ల తిరుపారావు, మార్తి కొండలరావు, మన్నె కృష్ణారావు, తెల్లగొర్ల చిన్నలింగస్వామి, అమిరబోయిన భిక్షమయ్య, రాసాల కనకయ్య, యరదేశి నర్సింహరావు, మెట్టెల నాగేశ్వరరావు, రాసాల నవీన్, ఆవుల వెంకయ్య, కొమెర నాగేశ్వరరావు, పచ్చిపాల వెంకటరత్నం, మన్నె లింగారావు, మన్నె రవి, మేకల శ్రీను, కనకబండి రమేష్, గుండెబోయిన ఎలమంచి, మార్తి శ్రీను, గోరెంట్ల భద్రయ్య, మీగడ లింగరాజు, మార్తి గోపి తదితదరులు పాల్గొన్నారు.




## జిఎంపిఎస్ నూతన కార్యవర్గం

*నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి మండల గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) అధ్యక్ష, కార్యదర్శులుగా తెల్లగొర్ల లింగస్వా మి, యడ్ల తిరుపతిరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శనివారం నేలకొండపలి ్ల లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు మండల గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం సదస్సు జరిగింది. ఈ సదస్సులో మండల గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ సమితి ర్ట్రాష కార్యదర్శిగా తురక




*తిరుమలాయపాలెం,అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా మండల పరిధిలోని ఎదుళ్ళచెరువు గ్రామానికి చెందిన తురక నాగరాజుప ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం ఖమ్మం నగరంలో జరిగిన సమావేశంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి నేషనల్ వైస్ చైర్మన్ ఆద్వర్యంలో ఎన్నుకున్నారు. పద్మశ్రీ వనజీవిరామయ్య చేతుల మీదుగా నియామకపత్రాలు అందించారు. నాగరాజు మాట్లాడుతూ....ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ ఆఫ్ కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. ప్రజలకు రాజ్యాంగం ప్రకారం లభించిన హక్కులను అనుభవించే హక్కుతో పాటు ఆ హక్కులను జాగ్రత్తగా కాపాడే బాధ్యత కూడా ప్రజలందరూ తీసుకోవాలన్నారు. రాజ్యాంగం 13 నుండి 35వ ఆర్టికల్ ప్రకారం ప్రజలందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. చట్టం అందరికీ సమానమేనని, స్వేచ్ఛ, స్వాంత్ర్యాలకు భంగం కలిగినప్పుడు మానవ హక్కుల పరిరక్షణ సమితి ద్వారా వారికి సహాయం అందించేందుకు కృషి చేస్తుందన్నారు.

# 20ఏళ్ళకే శిథిలావస్థలో తహశీల్దార్ ఆఫీస్

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం 20ఏళ్ళకే విధిలావస్థకి చేరుకుందని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను శనివారం పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజల అవసరాలు తీర్చేందుకు రూ. లక్షలు ప్రజాదన్నాన్ని ఖర్చుచేసి ప్రభుత్వ కార్యాలయం నిర్మిస్తే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నాసిరకంగా బిల్డింగ్ నిర్మించడం వలన 20 సంవత్సరాలకే శిథిలావస్థకు చేరి తహశీల్దార్ కార్యాలయం మొత్తం వర్షంపు నీటితో కురుస్తుందని ఆయన అన్నారు. గతంలో కూసుమంచిలో భూముల రిజిస్ట్రేషన్ ఉన్నప్పుడు ఆఫీసు అంత రద్దీగా లేదని, ఇప్పుడు ధరణి వచ్చిన తర్వాత వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లు తహశీల్దార్



కార్యాలయాల్లో చేస్తున్నందున ప్రజలు వేచి ఉండవల్సి వస్తుందని, దానితో తహశీల్దార్ కార్యాలయం వర్షం వచ్చినప్పుడల్లా కార్యాలయం అంతా తడిసి ముద్ద అవుతుందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బిల్డింగ్ అంతా పెచ్చులు పెచ్చులుగా క్రింద పడుతూ కార్యాలయంలో ఉన్న రికార్డులన్నీ తడుస్తున్నాయని, విధులు నిర్వహించే రెవిన్యూ సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు.



వెంటనే తిరుమలాయపాలెంలో నూతన తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కొలిచలం స్వామి, నేరుసుల వెంకటేష్, మద్దినేని శ్రీనివాస్, ఇప్పల పుష్పావతి, బి రాములు, కొమ్ము నాగేశ్వరరావు, కె ఉప్పలయ్య, కె వెంకన్న, కోటయ్య, వల్లపు కోటయ్య, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అనాధలు, అభాగ్యుల ఆకలి తీరుస్తున్న అక్షర నిర్మాణ్ సంస్థ

*కామేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

అక్షర నిర్మాణ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కామేపల్లి మండలంతో పాటు జిల్లాలో అన్నార్తులకు అనాధలకు ఆకలి తీర్చే రాజభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గత ఏడాది అంతర్జాతీయ ఆహార దినోత్సవం అక్టోబర్ 16న ఫౌండేషన్ ద్వారాఅన్నార్తులకు రాజభోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు.





సంసనద ఆద్వర్యంలో రాత్రి బోజన కార్యక్రమాన్ని ప్రారంభించి ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకుంది. మరో అడుగు ముందుకు వేసి అక్టోబరు 16వ తేదీన 2022న అంతర్జాతీయ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం చుట్టు పక్కల అనాధలు అన్నార్తులు నిరాశ్రయులకు 100మందికి ఆకలి తీర్చింది. మరో ప్రయత్నం సామాజిక సేవా దృక్పదం కలిగిన ప్రతి ఒక్కరికి తమకు సహకరించిన వారందరికి దన్యవాదాలు ఆ సంస్థ అద్యక్షులు మందాల నాగరాజు శనివారం తెలిపారు. గత 20సంవత్సరాలుగా అక్షర నిర్మాణ పౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేసూనత నిరక్షరాస్యులకు అక్షరాభ్యాసం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ యువత భవిత ఓటరు చైతన్య ప్లాస్టిక్ నిషేదం ప్రచార రథం అంటే కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర నిర్మాణ్ స్వచ్ఛంద సేవా సంస్థ అద్యక్షులు మందాల నాగరాజు, ట్రెజరర్ నిర్మలరాజన్, సంస్థ వాలంటీర్లు, రామచంద్రిక



రాజన్, సీతారామ రాజన్, మహస్త్ర, రాహుల్, అరవింద్, సమీర్, జగదీష్, శ్రీను, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహణ

*కామేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

జడ్పీహెచ్ఎస్ పాతలింగాలలో బాలల సభను శనివారం ఘనంగా నిర్వహించారు. జీవశాస్త్ర ఉపాద్యాయులు వి కమల్ మాట్లాడుతూ....పిల్లలు సీజనల్ వ్యాధుల నివారణోపాయం గురించి చక్కగా వివరించారు. అనంతరం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగాచేతలను శుభ్రంగా కడుకోవడం ఏలా అనే దాని గురించి ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎన్ సుధాకర్, గణిత ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. అనంతరం పాఠశాలలో పీటీఏ సమావేశంను ఉదయం నిర్వహించారు.

## ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితా ప్రదర్శన



*కామేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*

కామేపల్లి మండల పరిధిలోని జోగ్గూడెం,బర్లగూడెం 2,3 అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టులకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధుల వివరాలు శనివారం ఆయా గ్రామ పంచాయితీ కాఆ్యలయాల్లో మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ ఆఫీస్‌ల నోటీసు బోర్డులపై ప్రదర్శించటం జరిగిందని కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్ దయామణి తెలిపారు. సంబంధిత అభ్యర్ధులు అట్టి వివరాలను చూసుకోవాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వి లలితమ్మ, సర్పంచ్ జర్పుల భగవాన్, హెచ్ఎం జి విద్యాసాగర్, ఉపాధ్యాయుడు చిలుముల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గిడ్డంగిని తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఈవిఎం గిడ్డంగిని తనిఖీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరీయాడికల్ తనిఖీ నివేదిక సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఈవిఎం గిడ్డంగిని తెరిచి ఈవిఎంలను పరిశీలించారు. ఈవిఎం గిడ్డంగుల వద్ద విధులు,పోలీసు గార్డు హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. గిడ్డంగిలోని అగ్నిమాపక పరికరాల పరిస్థితిని జిల్లా అగ్నిమాపక శాఖాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం



అప్రమత్తంగా ఉండాలని,సిసిటివి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సామాగ్రిని పరిశీలించారు. భద్రతా, రవాణా



పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి జయప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

**-కొమ్ము(గిరిజన) నృత్య పోటీల్లో ప్రధమ బహుమతి**

**-జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక విద్యార్థులను అభినందించిన పివో గౌతమ్ పోట్రూ, ఆర్‌సివో డేవిడ్ రాజ్**



**చర్ల ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులకు ఈనెల 12, 13 తేదిల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో రెండురోజుల పాటు కల్చులర్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ ఫెస్ట్‌లో 23 ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్స్‌కి చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. చర్ల ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు రెండు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారు. గిరిజన సాంప్రదాయ నృత్యమైన కొమ్ము డాన్స్ ప్రదర్శించి, మొదటి స్థానంలో నిలిచారు. గిరిజన సాంప్రదాయ సంగీత విభాగంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ శకుంతల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు షీల్డ్‌తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేసినట్లు ఆమె తెలిపారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి కల్చులర్ ఫెస్ట్‌లో విద్యార్థులు పాల్గొననున్నారన్నారు. రాష్ట్ర కల్చరల్ ఫెస్ట్ పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థులను ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రూ, ఏకలవ్య మోడల్ స్కూల్ ఆర్‌సివో డేవిడ్ రాజ్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.



## దళిత బంధు యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు దళిత బంధు పథకంకు ఎంపికైన 22 మంది లబ్దిదారులకు వారు ఎంచుకున్నటువంటి యూనిట్స్‌ను ఎసెట్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్దిదారులకు ఇచ్చినటువంటి కార్ టాక్సీ, అశోక్ లేల్యాండ్ ట్రక్కును శాసనసభ్యులు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ .. దళిత బంధు యూనిట్లు మంజూరైన ప్రతి ఒక్క వ్యక్తి దళిత బంధు యూనిట్లను ఉపయోగించుకుని తగిన రీతిలో అభివృద్ధి చెందే విధంగా ముందుకు సాగాలని మార్గనిర్దేశ్యం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, సరెళ్ల వెంకటేష్, నిట్ట రాజు, రాగం సుధాకర్, దళిత బంధు లబ్దిదారులు కొత్త జయంత్, పులిదిండి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**-మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బాల భాస్కర్‌రెడ్డి**

**వైద్యవిభాగం ఖమ్మం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

మానవుని ప్రతి ఒక్కరి హృదయంలో గుండె పదిలంగా ఉండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ముందస్తుగా ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ఖరీదైన ధరలను తగ్గించి తక్కువ ధరకు ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరంలో శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. నగరంలోని నెహ్రూనగర్‌లోని ప్రసూన హాస్పిటల్‌లో శనివారం నిర్వహించిన కార్డియాక్ స్క్రీనింగ్ ప్యాకేజెస్ ప్రకారం అసలు ధర రూ. 3700 ఉన్నప్పటికి కేవలం రూ. 999లకు మాత్రమే పాల్గొన్న రోగులకు పరీక్షలు నిర్వహించి నిర్ధారించారు. ఈ శిబిరంలో బిపి,షుగర్, క్రియాటినైన్,2డి ఏకో,



లిపిడ్ ప్రొఫైల్, ఈసీజీ వంటి సదుపాయాలకు పరీక్షలు చేశారు.ప్రసూన కార్డియాక్ అండ్ సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్ నందు జరిగిన గుండె వైద్య శిబిరానికి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి ప్రజలు విచ్చేసి పరీక్షలు చేయించుకొని విజయవంతం చేశారని కార్డియాలజిస్ట్ డాక్టర్ జంజిరాల శశివర్ధన్, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బాలభాస్కర్‌రెడ్డి తెలిపారు. రెండవరోజు ఏర్పాటు చేసిన శిబిరంలో గుండెకు సంబంధించిన వ్యాధి గ్రస్తులు సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి రవిచంద్ర దాతృత్వం

**రఘునాథపాలెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మరోసారి తన ఉదార స్వభావంతో దాతృత్వాన్ని చాటుకున్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పావురాల ఖాసీం కుటుంబానికి చేయూతనందించారు. శనివారం బాధిత కుటుంబానికి రవిచంద్ర వితరణ కింద రూ. 15వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఆయన సూచన పురస్కరించుకొని రవిచంద్ర తరుపున ఖాసీం కుటుంబ సభ్యులకు అందజేసి వారిని ధైర్యంగా ఉండమని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకుల గాంధీ, సంఘం ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నరసయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ చెన్నబోయిన సైదులు, గ్రామ ప్రముఖుడు కూరాకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేడే గ్రూప్I పరీక్ష..

**- అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**కొత్తగూడెం, అక్టోబర్ 15 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం10.30 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్ 1 పరీక్ష జరగనుందని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ మేరకు అభ్యర్థులకు ఆయన ఆల్‌ది బెస్ట్ చెప్పారు. ఉమ్మడి జిల్లాల్లో పరీక్ష రాసే అభ్యర్థుల కోసం వారి సందేహాలు, సమస్యలు పరిష్కరించేందుకు ఈ హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు హెల్ప్ డెస్క్‌లకు ఫోన్ చేసి సహాయత పొందాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం-0874-241950, 9392919743 (వాట్సాప్), ఖమ్మం-9063211298/1077 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## జోనల్ స్థాయి క్రీడలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

**-గురుకులం జోనల్ స్థాయి క్రీడ పోటీల ఆహ్వాన పత్రిక విడుదల**

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త:**





ఈనెల 17 నుండి 19 వరకు జరుగు గురుకులం జోనల్ స్థాయి క్రీడలు ఎటువంటి అవతవకులకు పాల్పడకుండా సజావుగా జరిగేలా చూడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు. శనివారం తన చాంబర్లో సోమవారం నుండి ప్రారంభమయ్యే గురుకులం జోనల్ స్థాయి క్రీడ పోటీల ఆహ్వాన పత్రికను ఇంచార్జ్ సీఓ గురుకులం డేవిడ్‌రాజ్, ప్రిన్సిపాల్ పిఓకి అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ.. వర్షాకాలం నడుస్తున్నందున భద్రాచలం, కిన్నెరసానిలలో జరిగే పోటీలకు బాల, బాలికలు ఎక్కువ సంఖ్యలో హాజరవుతున్నందున వారికి, వారితో పాటు వచ్చే ప్రిన్సిపాల్‌లకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక వసతి సౌకర్యాలు ఎటువంటి లోటు పాట్లు లేకుండా కల్పించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని క్రీడలు సజావుగా జరిగేలా సంబంధిత ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విజయవంతం అయ్యేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, కిన్నెరసాని గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురానికి రూ.50వేలు విరాళం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్న అరుణాచలం దేవాలయ రాజగోపుర నిర్మాణానికి హైద్రాబాద్‌కు చెందిన సతీష్, సునంద దంపతులు వారి కుటుంబసభ్యులు రూ.50వేల విరాళాన్ని శనివారం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి అందించారు. ఇటీవల ఆలయాన్ని దర్శించిన ఆ కుటుంబం తమ కుటుంబానికి మేలు జరగాలని, శివాలయంలో పూజలు నిర్వహించి మొక్కుకున్నారు. వారి మొక్కిన మొక్కులు నెరవేరడంతో దేవాలయంలో రాజగోపుర నిర్మాణానికి రూ.50వేలు విరాళం అందించారని శివనాగస్వామి తెలిపారు. ప్రభుత్వ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉద్యోగం రావడంతో ఆ కుటుంబం ఆనందంతో తమ మొక్కులను తీర్చుకుంది.